# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




హజ్ యాత్ర దరఖాస్తులకు గడువు పెంపు: ఫరూక్

7

'ఆగస్ట్ 2న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలి. గ్రామ సచివాలయం నుంచి పంచాయతీలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల స్థాయిలో కార్యక్రమం నిర్వహించండి. రైతులకు హామీ ఇచ్చినట్టుగానే 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసి చూపిస్తున్నాం. ఆ ఆనందం రైతుల ముఖాలపై ప్రతిబింబించాలి.



అన్నదాత సుఖీభవ పథకంపై సచివాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు. హాజరైన సీఎస్ విజయానంద్, వ్యవసాయ, ఆర్థిక, రెవెన్యూ శాఖల అధికారులు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షకు హాజరైన జిల్లాల కలెక్టర్లు.

2

# రైతే రాజు!

## 2న 'అన్నదాత సుఖీభవ'

- 46,85,838 మంది రైతులకు పథకంతో లబ్ధి
- మొదటివిడతలో ఒక్కో రైతుకు రూ.5,000
- రూ.2,342.92 కోట్ల నిధుల కేటాయింపు
- కేంద్రం ఇచ్చే రూ.2 వేలు కలిపి రూ.7 వేలు జమ
- ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా లబ్దిదారులకు సందేశం
- సాగునీటి ఎద్దడి, ఎరువుల కొరత రానివ్వకండి
- జిల్లా కలెక్టర్లకు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- సందేహాల నివృత్తికి 155251 టోల్ ఫ్రీ నెంబర్



కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఆగస్ట్ 2న అమలు చేయాలని నిర్ణయించింది. ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. దీంతో రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు లబ్ధి పొందుతారు. మొదటి విడతలో రాష్ట్రవాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున మొత్తం రూ.2,342.92 కోట్ల నిధుల్ని వారి ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేయనుంది.

# ప్రకృతి ఒడిలో అమరావతి

- నేచర్ కాన్సెప్టుతో ప్రజా రాజధాని నిర్మాణం
- రహదారులు, కూడళ్లు, గ్రీన్ బెల్ట్, బఫర్ జోన్లలో ఆహ్లాదకరమైన వాతావరణం
- దేశీయ వృక్షజాతులు, ఔషధ మొక్కలకు ప్రాధాన్యమిస్తూ హరిత ప్రణాళిక
- సింగపూర్ బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలో అమరావతిలో గృహనిర్మాణం
- అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష



3

రాజధాని అమరావతి నగరాన్ని అతిపెద్ద లంగ్ స్పేస్ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతి ఇన్ నేచర్ అనే కాన్సెప్టుతో హరిత ప్రణాళికల్ని అమలు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాజధానిలో నిర్మితమవుతున్న ప్రధాన ట్రంక్ రోడ్లు, అనుబంధ రహదారులు, ఎల్పీఎస్ లేఅవుట్ల వద్ద నిర్మించే రహదారులు, బఫర్ జోన్లు, గ్రీన్ జోన్లు, ముఖ్యమైన కూడళ్లను అత్యంత ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు వీలుగా పచ్చదనాన్ని పెంపొందించాలని సీఎం స్పష్టం చేశారు.

## ప్రతీ నీటి బొట్టూ సద్వినియోగం కావాలి

3

- సముద్రంలోకి వృధాపోయే నీటితో రిజర్వాయర్లు నింపండి
- ఆగస్ట్ 31న కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు హంద్రీ నీవా జలాలు
- ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

## జగన్ మాఫియా వల్లనే.. ప్రజల భద్రతకు ముప్పు!

రాష్ట్రంలో షార్ప్ షూటర్లు దిగారని.. వారివల్ల జగన్ భద్రతకు ముప్పు వస్తుందేమోనని నీలి మీడియా ప్రచారం చేస్తున్నది. ఇది బహుశ మరో కోడికత్తి, గులకరాయిలాంటి సానుభూతి డ్రామా కావచ్చు. లేదా వేలాదిమంది ప్రాణాలు తీసిన మద్యం కుంభకోణంపై ప్రజాదృష్టి మళ్లించే డైవర్షన్ ఎత్తుగడ కావొచ్చు!

6

# విశ్వాస పునరుద్ధరణ!



- సింగపూర్ ఇన్వెస్టర్లను ఆకట్టుకున్న మంత్రి లోకేష్
- పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంచిన పరిణితి
- ఏపీ అనుకూలతలపై సమర్థ ప్రసంగాలు, చర్చలు
- సింగపూర్ టూర్ సక్సెస్‌తో స్వదేశానికి చేరిన యువనేత

- వివరాలు 2 లో..

## నేడు 'గండికోట'కు శంకుస్థాపన

- పాల్గొననున్న సీఎం చంద్రబాబు
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- గండికోటలో ఏర్పాట్ల పరిశీలన

8





4

# ఐదేళ్లలో 45వేల కోట్లు

- సింగపూర్ పర్యటనతో సాధించిన ఘనత ఇదీ
- చంద్రబాబు నేతృత్వంలో సింగపూర్ టూర్ సక్సెస్
- రికార్డులను సరిచేయడానికి సింగపూర్ పర్యటనకు వెళ్లాం
- పెట్టుబడులను అడ్డుకునేందుకు వైసీపీ తప్పుడు ఈ-మెయిల్స్
- గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడులకంటే 14 నెలల్లో వచ్చిందే ఎక్కువ
- మీడియా సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి మంత్రి నారా లోకేష్

## సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి

- మంత్రి నారా లోకేష్

5



అన్నదాత సుఖీభవ పథకంపై సచివాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు. హాజరైన సీఎస్ విజయానంద్, వ్యవసాయ, ఆర్థిక, రెవెన్యూ శాఖల అధికారులు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షకు హాజరైన జిల్లాల కలెక్టర్లు.

# 2న 'అన్నదాత సుఖీభవ'

- 46,85,838 మంది రైతులకు పథకంతో లబ్ధి
- మొదటివిడతలో ఒక్కో రైతుకు రూ.5,000
- రూ.2,342.92 కోట్ల నిధుల కేటాయింపు
- కేంద్రం ఇచ్చే రూ.2 వేలు కలిపి రూ.7 వేలు జమ
- ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా లబ్ధిదారులకు సందేశం
- సాగునీటి ఎద్దడి, ఎరువుల కొరత రానివ్వకండి
- జిల్లా కలెక్టర్లకు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- సందేహాల నివృత్తికి 155251 టోల్ ఫ్రీ నెంబర్



అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఆగస్ట్ 2న అమలు చేయాలని నిర్ణయించింది. ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. దీంతో రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు లబ్ధి పొందుతారు. మొదటి విడతలో రాష్ట్రవాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున మొత్తం రూ.2,342.92 కోట్ల నిధుల్ని వారి ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేయనుంది.

## రైతులకు సాయం భారం కాదు... బాధ్యత

'అన్నదాత సుఖీభవ' అమలు సన్నద్ధతపై గురువారం సచివాలయంలో ఆర్థిక, రెవెన్యూ, జలవనరులు, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతీ రైతుకూ అన్నదాత సుఖీభవ అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యతగా గుర్తెరగాలని సీఎం సూచించారు. రైతులకు నిధులే కాదు.. నీళ్లూ ఇస్తున్నామని చెప్పారు.

## ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం

'ఆగస్ట్ 2న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలి. గ్రామ సచివాలయం నుంచి పంచాయతీలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల స్థాయిలో కార్యక్రమం నిర్వహించాలి. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ చిన్నాభిన్నం చేసింది. నాడు ఆర్థిక విధ్వంసం జరిగింది. ప్రతీ వ్యవస్థనూ పునర్నిర్మిస్తున్నాం. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రైతులకు హామీ ఇచ్చినట్టుగానే 'అన్నదాత సుఖీభవ'ను అమలు చేసి చూపించాం. పథకాలు అమలు చేస్తూ ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం. చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి. రాజకీయ నేతలు పాలసీలు మాత్రమే తయారు చేస్తారు. వాటిని అమలు చేసేది అధికారులే. వ్యవస్థలో అందరూ జావాబుదారీతనంతో వ్యవహరించాలి. అన్నదాత సుఖీభవ అందుకునే రైతులకు సెల్ ఫోన్లకు ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించండి' అని ముఖ్యమంత్రి సూచించారు.

## వ్యవసాయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం

'ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. బొప్పాయి ధర తగ్గిందని కథనాలు వస్తున్నాయి. వాటిపైనా సమీక్ష చేసి రైతులకు న్యాయం చేయాలి. ఎరువుల విషయంలో కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలి. ఎక్కడా కొరత రానీయొద్దు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువనుంచి వరద కొనసాగుతోంది. గండికోట, బ్రహ్మంసాగర్, సోమశిల, కండలేరు ప్రాజెక్టులను వందశాతం నీటితో నింపాలి. రిజర్వాయర్లలో ఎంత నీరుందనే సమాచారం ఉండాలి. నీటి నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలి. భారత్‌పై అమెరికా 25శాతం సుంకాలు విధించింది. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్ని దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొనాలి. ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం అందించిన సాయం, ఇతర వివరాలతో కరపత్రం రూపొందించి క్షేత్రస్థాయిలో ఇవ్వాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లకు సూచించారు.

## ఆగస్ట్ 2న ఒక్కో రైతుకు రూ.7,000 జమ

ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏటా రూ.20,000 చొప్పున అందిస్తామన్న కూటమి హామీని 'అన్నదాత సుఖీభవ', 'పీఎం కిసాన్' అమలుతో నెరవేర్చినట్టయ్యింది. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14,000 ఇవ్వనుంది. మొదటి, రెండో విడత రూ.5 వేల చొప్పున, అలాగే మూడో విడత రూ.4 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. రూ.14 వేలను 3 విడతలుగా అందించాలని గతంలోనే నిర్ణయించారు. కేంద్రం మొదటివిడతగా రూ.2,000 చొప్పున రూ.831.51 కోట్లు రైతులకు సాయం చేయనుంది. దీంతో ఆగస్ట్ 2న కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేసినట్టవుతుంది. మరోవైపు 'అన్నదాత సుఖీభవ'కు సంబంధించి 59,750 గ్రీవెన్సులు నమోదుకాగా... వాటిలో 58,464 దరఖాస్తులను పరిష్కరించారు. ఈ పథకంపై సందేహాలను నివృత్తి చేసేందుకు 155251 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులో ఉంచారు. సమీక్షలో సీఎస్ కె విజయానంద్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, సీసీఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయలక్ష్మీ, సీఎం ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పియూష్ కుమార్, సీఎం కార్యదర్శి రాజమౌళి, అగ్రికల్చర్ డైరెక్టర్ ఢిల్లీరావు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

---

# విశ్వాస పునరుద్ధరణ!

- సింగపూర్ ఇన్వెస్టర్లను ఆకట్టుకున్న మంత్రి లోకేష్
- పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంచిన పరిణితి
- ఏపీ అనుకూలతలపై సమర్థ ప్రసంగాలు, చర్చలు
- సింగపూర్ టూర్ సక్సెస్‌తో స్వదేశానికి చేరిన యువనేత

సింగపూర్ (అమరావతి): రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ చేసిన సింగపూర్ పర్యటన విజయవంతమైంది. నాలుగురోజుల పర్యటన ముగించుకొని గురువారం స్వరాష్ట్రానికి బయలుదేరిన మంత్రి లోకేష్‌కు అక్కడి తెలుగు ప్రవాస భారతీయులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ కంపెనీలకు ఎదురైన చేదు అనుభవాన్ని చెరిపేసి వారిలో నమ్మకాన్ని నింపేందుకు మంత్రి లోకేష్ చేసిన ప్రయత్నం సఫలీకృతమైంది. కనీవినీ ఎరుగనిరీతిలో సింగపూర్ ప్రభుత్వ పెద్దలు, పారిశ్రామికవేత్తల నుంచి లభించిన స్పందన ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను ఇనుమడింపజేసింది. నాలుగురోజుల పర్యటనలో సీఎంతో కొన్ని, విడిగా మరికొన్ని కార్యక్రమాల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పారిశ్రామికవేత్తలతో వన్ టు వన్ చర్చలు 19, జిటుజి(గవర్నమెంటు టు గవర్నమెంట్) సమావేశాలు 6, 4 రౌండ్ టేబుల్ సమావేశాలు, 4 సైట్ విజిట్లు, రోడ్ షో/ డయాస్పోరా ఈవెంట్స్ 2 కలిపి మొత్తం 35 కార్యక్రమాలకు లోకేష్ హాజరయ్యారు.

ముఖ్యమంత్రి నేతృత్వంలో సింగపూర్ వెళ్లిన బృందానికి సామాన్య తెలుగు ప్రవాసభారతీయుడి నుంచి...ఆ దేశ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నం వరకు అపూర్వ స్వాగతం లభించింది.

ఈనెల 27న తొలిరోజు ఏపీఎన్ఆర్‌టి ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్ చేసిన ప్రసంగం సింగపూర్ ఎన్ఆర్ఐలలో స్ఫూర్తినింపింది. ఏపీ బ్రాండ్‌ను ప్రమోట్ చేయడంలో ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేష్ ఇచ్చిన పిలుపు వారిలో చైతన్యాన్ని నింపింది. 4రోజుల పర్యటనలో ఎయిర్‌బస్, ఎవర్‌వోల్ట్, గూగుల్ క్లౌడ్, మైక్రో సాఫ్ట్, మురాటా ఇంజనీరింగ్, కెరియర్, ఇన్ఫినియన్, ఐవిపి సెమి, క్యాపిటాల్యాండ్, ఎ బీమ్ కన్సల్టింగ్, డిటిడిఎస్ వంటి గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేష్ ఫల వంతమైన చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనకు నెలకొన్న అనుకూలతలు, అనుసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అందజేస్తున్న ప్రోత్సాహకాలు, అమలు చేస్తున్న సులభతర వాణిజ్య విధానాలను వివరిస్తూ మంత్రి జరిపిన చర్చలు పారిశ్రామికవేత్తలను ఆలోచింపజేశాయి. ఏపీలో పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే ప్రయోజనాలను లోకేష్ ద్వారా ఆసక్తిగా తెలుసుకున్న పారిశ్రామికవేత్తలు తమసంస్థల ఉన్నతస్థాయి బృందాలతో చర్చించి సానుకూల నిర్ణయాలుతీసుకుంటామని మాట ఇచ్చారు. ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక అనుమతుల నుంచి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించే వరకు ఆయా సంస్థల పూర్తి బాధ్యత తమదేనంటూ రెండో రోజు ఏపీ–సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షోలో మంత్రి ఇచ్చిన భరోసా పరిశ్రమదారులను ఆకర్షించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమెరికా, దావోస్ పర్యటనల తర్వాత సింగపూర్‌లో మంత్రి లోకేష్ చేసిన పెట్టుబడుల యాత్ర విజయవంతమై.. పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని నింపింది.

# ప్రకృతి ఒడిలో అమరావతి

- నేచర్ కాన్సెప్టుతో ప్రజా రాజధాని నిర్మాణం
- రహదారులు, కూడళ్లు, గ్రీన్ బెల్ట్, బఫర్ జోన్లలో ఆహ్లాదకరమైన వాతావరణం
- దేశీయ వృక్షజాతులు,ఔషధ మొక్కలకు ప్రాధాన్యమిస్తూ హరిత ప్రణాళిక
- సింగపూర్ బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలో అమరావతిలో గృహనిర్మాణం
- అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతి నగరాన్ని అతిపెద్ద లంగ్ స్పేస్ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతి ఇన్ నేచర్ అనే కాన్సెప్టుతో హరిత ప్రణాళికల్ని అమలు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్–బ్లూ మాస్టర్ ప్లాన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాజధానిలో నిర్మితమవుతున్న ప్రధాన ట్రంక్ రోడ్లు, అనుబంధ రహదారులు, ఎల్పీఎస్ లేఅవుట్ల వద్ద నిర్మించే రహదారులు, బఫర్ జోన్లు, గ్రీన్ జోన్లు, ముఖ్యమైన కూడళ్లను అత్యంత ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు వీలుగా పచ్చదనాన్ని పెంపొందించాలని సీఎం స్పష్టం చేశారు. రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఔషధ మొక్కలు నాటటంతో పాటు రాజధాని ప్రాంతం అంతా జీవ వైవిధ్య ప్రాంతంగా మారాలని పేర్కొన్నారు. గ్రీన్ బెల్ట్, బఫర్ జోన్లలో దేశీయ వృక్ష జాతులు ఉండేలా చూడాలని సూచించారు. అలాగే రివర్ ఫ్రంట్‌ను అత్యంత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు.

**బ్లూ, గ్రీన్, పుష్ప వికసిత రాజధాని**

గ్రీన్, బ్లూ నగరంగా అమరావతిని తీర్చిదిద్దటంతో పాటు ఏడాది పొడవునా వివిధ కాలాల్లో వేర్వేరు జాతుల పుష్పాలు వికసించి ఆహ్లాద పరిచేలా మొక్కలు నాటాలని సీఎం పేర్కొన్నారు. ప్రజలు, పర్యాటకులు వాటి గురించి మాట్లాడుకునేలా ఈ పుష్పాలు సీజన్ల వారీగా వచ్చేలా ప్రణాళిక చేపట్టాలని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో వివిధ ఫల, పుష్ప జాతులకు చెందిన మొక్కలు, చెట్లు ఉండేలా కార్యాచరణ చేపట్టాలని ఏడీసీ అధికారులకు సూచించారు. అమరావతిని సుందరంగా తీర్చిదిద్దేందుకు బెంగుళూరు నగరంతో పాటు సింగపూర్ సహా వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే ఔషధ మొక్కలు, అరుదైన, అంతరించి పోతున్న జాతుల మొక్కలు, వృక్షాలనుకూడా సంరక్షిస్తున్న ప్రాంతంగా అమరావతి ఉండాలని సూచించారు. ఔషధ మొక్కలను పెంచేందుకు ప్రముఖ యోగాగురు బాబారామ్ దేవ్‌నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఏపీలో నర్సరీలు కలిగిన ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన కడియంను కూడా ప్రోత్సహించేలా చూడాలన్నారు. హిమాలయాల నుంచి కన్యాకుమారి వరకూ వివిధ ప్రాంతాల్లో ఉన్న దేశీయ వృక్ష జాతులను కూడా అమరావతిలో పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ గ్రీన్ ప్రాంతం అంతా కాలుష్యాన్ని నియంత్రించటంతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. అమరావతి బ్యూటిఫికేషన్ ప్రణాళికలో స్థానికంగా ఉన్న యూనివర్శిటీలు, విద్యార్థుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. చారిత్రక నగరంగా అమరావతి సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడటంతోపాటు ఆధునికంగా పార్కులను తీర్చిదిద్దాలని అన్నారు.

**సేదదీరేలా కృష్ణా రివర్ ఫ్రంట్**

రాజధాని అమరావతి నగరంలోనూ అత్యంత నాణ్యమైన, అందరికీ అందుబాటులో గృహ నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సింగపూర్‌లోని బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలోనే రాజధాని నగరంలో గృహ నిర్మాణ ప్రాజెక్టుల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చెట్లు, పార్కులు నిర్మించాలని స్పష్టం చేశారు. 250 ఎకరాల ప్రాంతంలో 10 వేలమంది నివసించేలా బిడదారి ఎస్టేట్‌ను నిర్మించాలన్నారు. అలాగే ప్రకృతిలో సేదదీరేలా వివిధ ప్రాంతాలను తీర్చిదిద్దాలన్నారు. రాజధానిలో నిర్మించే వివిధ పార్కుల్లో వివిధ దేశాల పేర్లను పెట్టటంతోపాటు ఆయా దేశాల్లో పెరిగే పుష్పజాతుల మొక్కలుండేలా చూడాలన్నారు. ప్రధాన రహదారులకు ప్రకృతి పేర్లు కలిసొచ్చేలా పెట్టాలని స్పష్టం చేశారు.

అలాగే అమరావతిలో కొండవీటి వాగు,పాలవాగు సహా కాలువల వ్యవస్థను కూడా అత్యంతసుందరంగా కనిపించేలా ప్రణాళికలు చేయాలని స్పష్టం చేశారు. కృష్ణాతీరం ఇరువైపులా అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా మార్చాలన్నారు. రహదారి మార్గాలకు ఇరువైపులా సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. శాఖమూరు రిజర్వాయర్‌ను 50ఎకరాల ప్రాంతంలో సిద్ధం చేస్తున్నట్టు ఏడీసీ అధికారులు సీఎంకు వివరించారు. ఆ సరస్సు చుట్టూ గ్రీనింగ్‌తో పాటు సేదతీరేందుకు వీలుగా చెట్లనునాటాలని సీఎం సూచించారు. రహదారుల వెంట వెళ్తున్నవారు కూడా ప్రకృతిని ఆస్వాదించేలా బ్యూటిఫికేషన్ జరగాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.మరోవైపు కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజీకి ఎగువనున్న ఆరు దీవుల్ని కూడా సుందరంగా తీర్చిదిద్ది రివర్ ఫ్రంట్‌లను ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. అయితే పర్యావరణానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉండవల్లి కొండవున్న ప్రాంతం నగరంలో మధ్యన ఉంటుందని ఎక్కడినుంచి చూసినా పూలతో అందమైన వనంలా కనిపించేలా మొక్కలు నాటాలని అన్నారు.

# ప్రతీ నీటి బొట్టూ సద్వినియోగం కావాలి

- సముద్రంలోకి వృధాపోయే నీటితో రిజర్వాయర్లు నింపండి
- ఆగస్ట్ 31న కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు హంద్రీ నీవా జలాలు
- ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



అమరావతి(చైతన్య రథం): సముద్రంలోకి వృధాగా పోతున్న నీటితో రిజర్వాయర్లు నింపాలని సీఎం చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులకు ఈ నీటిని తరలించాలని దిశానిర్దేశం చేశారు. గురువారం సచివాలయంలో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, సమర్ధ నీటి నిర్వహణపై జల వనరులశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతీ నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో 771 టీఎంసీ మేర నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే మధ్య స్థాయి ప్రాజెక్టుల్లో 43 టీఎంసీ, చిన్న నీటి చెరువుల్లో 67 టీఎంసీ మేర నీరు నిల్వ ఉందని తెలిపారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా రిజర్వాయర్లు, చెరువుల్లో 882 టీఎంసీ మేర నీరు ఉన్నట్టు వివరించారు. ప్రస్తుతం కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహాలు కొనసాగుతున్నందున రాయలసీమలోని ప్రాజెక్టులకు నీటిని తరలించే అంశంపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నదుల్లోకి ఇంకా ఎన్ని రోజుల పాటు ప్రవాహాలు కొనసాగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. సోమశిల, కండలేరు, గండికోట, బ్రహ్మంసాగర్, పైడిపాలెం తదితర రిజర్వాయర్లన్నీ నింపాలని సీఎం ఆదేశించారు. రాయలసీమ ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువుల్లోకి ఇంకా 132 టీఎంసీ మేర నీటిని నింపేందుకు అవకాశముందని అధికారులు తెలిపారు. సగటున ప్రతీ రోజూ 4 టీఎంసీ మేర నీటిని తరలిస్తే ఎన్ని ప్రాజెక్టులను నింపే అవకాశముందో చూడాలని సీఎం సూచించారు. వీలైనంతమేర నీటిని తరలించి తుంగభద్ర, పెన్నా రివర్ బేసిన్లలో ఉన్న రిజర్వాయర్లను నింపాలన్నారు. గండికోట, మైలవరం, పీఏబీఆర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నుంచి కాలువలకు నీటిని విడుదలచేసి మరోవైపు వీటిని నింపాలని సూచించారు. పోతిరెడ్డిపాడు,మచ్చుమర్రి, హంద్రీనీవా నుంచి జీడిపల్లి రిజర్వాయర్‌కు కూడా నీటిని తరలించుకునే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వీలైనంత వరకూ వ్యయం లేకుండా గ్రావిటీ ద్వారా నీటిని తరలించాలని సీఎం అధికారులకు సూచనలు చేశారు.

**చెరువులతో పాటు భూగర్భజలాలూ నిండాలి**

రాష్ట్రంలోని 43 వేల చెరువులను నింపటం ద్వారా భూగర్భజలాలను కూడా రీఛార్జి చేయవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 1 మీటరుమేర భూగర్భజలాలు పెరిగితే 120 టీఎంసీ నీరు నిల్వ చేసినట్టేనన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సగటున భూగర్భజలాలు 9.8 మీటర్ల లోతున ఉన్నాయని అధికారులు వివరించారు. ఈ వ్యత్యాసాన్ని తగ్గించి మరో 5 మీటర్లమేర నిల్వలు పెరిగేలా చర్యలు తీసుకుంటే, 600 టీఎంసీ నీరు అందుబాటులోకి వస్తుందని సీఎం స్పష్టం చేశారు. రుతుపవనాల సీజన్ సాధారణ వర్షపాతం అంచనాలున్నందున.. అన్ని రిజర్వాయర్లలో 1300 టీఎంసీ మేర నీరు నిల్వ అవుతుందన్నారు. తద్వారా ఖరీఫ్, రబీ సీజన్లకు పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటుందని సీఎం అన్నారు. గ్రావిటీతోపాటు మొబైల్ లిఫ్టుల ద్వారా ఎన్ని చెరువులు నింపవచ్చన్న అంశాన్ని పరిశీలించాలని సీఎం స్పష్టం చేశారు. బ్రహ్మంసాగర్, గోరకల్లు, మారాల, చెర్లోపల్లి, పత్తికొండ ప్రాజెక్టులకు దిగువన ఉన్న అన్ని చెరువుల్ని తక్షణం నింపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మరోవైపు రిజర్వాయర్లు, చెరువులు నింపే అంశంపై సాగునీటి సంఘాలను క్రియాశీలకం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మొత్తంగా ఈ సీజన్‌లో చివరి ఆయకట్టు వరకూ ఎంతమేర నీరు తీసుకెళ్లగలమనేది ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. అలాగే చెరువులు, ప్రాజెక్టుల మరమ్మతులను కూడా వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు ఆగస్ట్ 31న నీళ్లు తీసుకెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ శాఖ స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఐదేళ్లలో రూ.45వేల కోట్లు

- సింగపూర్ పర్యటనతో సాధించిన ఘనత ఇదీ
- చంద్రబాబు నేతృత్వంలో సింగపూర్ టూర్ సక్సెస్
- రికార్డులను సరిచేయడానికి సింగపూర్ పర్యటనకు వెళ్లాం
- పెట్టుబడులను అడ్డుకునేందుకు వైసీపీ తప్పుడు ఈ-మెయిల్స్
- గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడులకంటే 14 నెలల్లో వచ్చిందే ఎక్కువ
- మీడియా సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్య రథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలో 4 రోజులపాటు విజయవంతంగా సింగపూర్‌లో పర్యటన పూర్తిచేశాం.రాబోయే ఐదేళ్లలో గవర్నమెంట్ ఆఫ్‌సింగపూర్ ఇన్వెస్టిమెంట్ కార్పొరేషన్ (జిఐసి), సింగపూర్ సావరిన్ ఫండ్ ద్వారా ఏపీలో రూ.45వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాం. ఇది రాష్ట్ర యువతకు గుడ్‌న్యూస్, జగన్‌కు బ్యాడ్ న్యూస్' అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఉండవల్లి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్రానికి పెట్టుబడుల సాధన, బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 4రోజులపాటు నిర్వహించిన సింగపూర్ టూర్ విశేషాలను మంత్రి వివరించారు. '1995 నుంచి సింగపూర్‌తో ముఖ్యమంత్రికి అనుబంధముంది. సింగపూర్‌లో మాకు తెలుగువారు ఘనస్వాగతం పలికారు. సింగపూర్ చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా రెండువేలమంది తెలుగువారు వచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం పలు కంపెనీల నుంచి కమిట్ మెంట్స్ తీసుకున్నాం. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయి. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నేరపూరిత రాజకీయాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఉదయం 8నుంచి రాత్రి 11.30వరకు రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. సీఎంతోపాటే మేంకూడా పోటీపడి పనిచేస్తున్నా'మని లోకేష్ స్పష్టం చేశారు.

## రికార్డులను సరిచేయడానికే వెళ్లాం

అధికారంలో ఉన్నా, లేకున్నా సీఎం చంద్రబాబును అక్కడి ప్రభుత్వం గౌరవిస్తూ వస్తుంది. సీఎం నేతృత్వంలో నారాయణ, టీజీ భరత్, నేను, ఐదుగురు ఐఏఎస్‌లు సింగపూర్ వెళ్లాం. రికార్డులను సరిచేయడానికే వెళ్లాం. గతంలో వారితో మాట్లాడకుండా ఏకపక్షంగా ఒప్పందాలు రద్దుచేసి సింగపూర్ కంపెనీలను తరిమేశారు. ప్రపంచవ్యాప్తంగా పారదర్శకతలో టాప్-5లో సింగపూర్ ఉంటుంది. అలాంటి దేశంపై అవినీతి ముద్రవేసేందుకు ప్రయత్నించారు. దీనివల్ల భారతదేశం కూడా నష్టపోయింది. మన రిప్యూటేషన్ పోయింది. సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నం, మంత్రి టాన్ సీలింగ్‌తో సహా అక్కడ ప్రభుత్వ పెద్దలందరితో చర్చలు జరిపాం. నాలుగురోజుల్లో ముఖ్యమంత్రి 26 ముఖాముఖి సమావేశాల్లో పాల్గొన్నారు. నేను 19 పారిశ్రామికవేత్తలతో చర్చలతో సహా 35 కార్యక్రమాలకు హాజరయ్యాను. టువాస్ పోర్టు, జురాంగ్ పెట్రో కెమికల్స్, ఐటి, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, స్పోర్ట్స్ రియల్ ఎస్టేట్ కంపెనీలతో చర్చించామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్ర

మురళీకృష్ణ అనే వ్యక్తి సింగపూర్ ప్రభుత్వానికి మంత్రులు, అధికారులు, హైకమిషనర్‌కు రాష్ట్రంలో అస్థిరమైన ప్రభుత్వం ఉందని, పెట్టుబడులు పెట్టొద్దని ఈ-మెయిల్ పంపారు. మేం ఆరా తీస్తే ఆ వ్యక్తి పెద్దిరెడ్డికి చెందిన పిఎల్ఆర్ కంపెనీతో, వైసీపీ నేతలతో తరచూ మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకునేందుకే ఇటువంటి కుట్రలకు తెరతీశారు. టీసీఎస్‌కు 99 పైసలకే భూమిలిస్తే కోర్టులో కేసులు వేశారు. అయితే వారికి కోర్టు అక్షింతలు వేసింది. అడుగడుగునా అభివృద్ధిని, పెట్టుబడులను అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నారు. చెన్నయ్‌లో ఒక కంపెనీకి ఇబ్బందివస్తే రాజకీయాలకు అతీతంగా అక్కడ రాజకీయపక్షాలన్నీ సింగపూర్ హైకమిషనర్ వద్దకు వెళ్లారు. రాజకీయ పోరాటం చెన్నయ్ వరకే. బయటకు వచ్చాక మేమంతా తమిళనాడువాళ్లం, రాష్ట్రం కోసం కలిసికట్టుగా ప్రయత్నిస్తామని వారు చెప్పారు. మన రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధి కోసం బాండ్స్ విడుదల చేస్తే ఆర్‌బిఐ నుంచి అందరికీ ఈ-మెయిల్ ద్వారా తప్పుడు ఫిర్యాదులు చేశారు. ఇటువంటి వారివల్లే ఏపీ బ్రాండ్ పడిపోతుంది. ఆ మెయిల్స్ చదువుతుంటే చాలా బాధేస్తుంది. ముఖ్యమంత్రి పేరు చెప్పి కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నాం. యుఏఇ మంత్రి ఇటీవల భారత్ పర్యటనలో విజయవాడ వచ్చాకే పక్క రాష్ట్రానికి వెళ్లారు. వైసీపీ మాత్రం అడ్డంకులు సృష్టిస్తోంది. వైసీపీ దుర్మార్గ చర్యలతో ఏపీతోపాటు దేశంలోని తెలుగువారూ నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసిన జగన్

2019నుంచి 24వరకు ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశాడు. అంతకుముందు సింగపూర్ సంస్థలు, ఏపీ చేసుకున్న ఒప్పందాన్ని కనీసం చర్చించకుండా రద్దుచేశారు. ఏపీకి అత్యధిక టాక్స్ పేయింగ్ కంపెనీ అయిన అమర్ రాజాను పక్క రాష్ట్రానికి తరిమారు. భారతదేశంలో అది పెద్ద మాల్ డెవలపర్ లులూ గ్రూప్ ఒప్పందం కూడా రద్దుచేశారు. దీనివల్ల నాశనమైంది ఏపీ బ్రాండ్. 2024 ఎన్నికల్లో అందుకే ఎన్డీయే కూటమిని ప్రజలు గెలిపించారు. ఒక రాష్ట్రం, ఒక రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి నినాదం. అనంతపురానికి కియా, కర్నూలుకు రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాకు రిలయన్స్ కంప్రెస్ట్ బయోగ్యాస్ ప్రాజెక్టు తెచ్చాం. అమరావతికి దేశంలోనే తొలిసారిగా జనవరిలో 158 క్యూబిక్ క్వాంటమ్ కంప్యూటర్ తెస్తున్నాం. కర్నూలుకు డ్రోన్ సిటీ, క్యాంపా కోలాలాంటి కంపెనీలు వస్తున్నాయి. ఉత్తరాంధ్రకు డేటాసిటీ, ఫార్మాకంపెనీలు, ఐటి పరిశ్రమలు, భారత్‌లోనే అతిపెద్ద ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాబోతోంది. కంపెనీల వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్‌కు ప్రయత్నిస్తున్నాం. తెలంగాణాకు హైదరాబాద్, కర్నాటకకు బెంగుళూరు, తమిళనాడుకు చెన్నయ్‌వుంటే ఏపీకి చంద్రబాబు ఉన్నారని ఆనాడు చెప్పాను అని లోకేష్ గుర్తు చేశారు.

## పట్టుదలతో పరిశ్రమలు రప్పిస్తున్నాం

సీబీఎన్ 4.0 అంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. 2024లో గెలిచిన వెంటనే ఆదిత్య మిట్టల్‌తో జూమ్ కాల్‌లో చర్చించాను. ఎన్ఎండిసి రా మెటీరియల్ కోసం సీఎంతో మాట్లాడి గ్రీన్ సిగ్నల్ ఇప్పించాను. ప్రధానితో ఈ విషయమై మూడుసార్లు చంద్రబాబు మాట్లాడారు. త్వరలో ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేస్తాం. 2029 నాటికి కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభమవుతుంది. రాష్ట్రంలో డాటా సెంటర్స్ ఏర్పాటుకు పలు సందేహాలు, కొన్ని కీలకమైన సమస్యలున్నాయి. 4 సమస్యలను పరిష్కరిస్తే విశాఖపట్నంలో డాటా సెంటర్ ఏర్పాటు చేస్తామని ఒక ప్రముఖ సంస్థ మాకు చెప్పింది. వాటన్నింటినీ పరిష్కరించాం. భారతదేశంలోనే అతిపెద్ద డాటా సెంటర్ విశాఖకు రాబోతోంది. ముంబయి వెళ్లి టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో చర్చలు జరిపా. దాంతో టాటా పవర్, టీసీఎస్ రాష్ట్రానికి వచ్చాయి. టాటా పవర్ 7గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను ఏర్పాటు చేయబోతోంది. విశాఖకు టీసీఎస్‌ను రప్పించేందుకు ఎకరా 99 పైసల చొప్పున 20ఎకరాలు సంస్థకు ఇచ్చాం. విశాఖకు ఐటి మ్యాప్‌లోకి తెచ్చేందుకు ఇలా చేశాం. దావోస్‌కి వెళ్లినపుడు కాగ్నిజెంట్ సీఈవోను కలిశా. విశాఖవస్తే 99 పైసలకు భూమి ఇస్తామని టీసీఎస్ రావడంతో ఆ తర్వాత కాగ్నిజెంట్ వచ్చింది. రాబోయే నాలుగేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిలో రాష్ట్రాలతోపాటు దేశాలతో పోటీ పడుతున్నాం. మా కృషి ఫలితంగా 2014నుంచి 24వరకు జరిగిన ఎంఓయులకంటే 14 నెలల్లో జరిగిన ఒప్పందాలే ఎక్కువ. రాష్ట్రాభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేస్తున్నామని లోకేష్ ఉద్ఘాటించారు.

## యువతకు ఉద్యోగాల కోసమే కంపెనీలకు భూములు

భారతీ సిమెంట్స్, హెరిటేజ్‌కు భూములు ఇవ్వలేదు. యువతకు ఉద్యోగాలిచ్చే టీసీఎస్, కాగ్నిజెంట్స్, డాటా సెంటర్‌లకు ఇచ్చాం. ఎస్ఐపిబి పెట్టి మూడురోజుల్లో కేబినెట్‌కు తెచ్చి ఐటి సంస్థలకు అనుమతులిచ్చాం. ఏపీకి పెట్టుబడులు రావాలి. 2029కల్లా ఉద్యోగాలు ఇవ్వాలన్న కండీషన్‌తో భూములిచ్చాం. ప్రధాని మోదీజీనుంచే మాకు 99 పైసలకు భూములు కేటాయించే ఐడియా వచ్చింది. మోదీ గుజరాత్ సీఎంగా ఉన్నపుడు పశ్చిమ బెంగాల్ అంగీకరించకపోతే.. టాటా మోటార్స్ నానో పరిశ్రమకు తక్కువ ధరకు భూములు ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆ నిర్ణయం కరెక్టు అని చెప్పింది. వేలకోట్ల భూములు కట్టబెడుతున్నామని ఆరోపణలు చేసేవారు గత ప్రభుత్వంలో ఒక్క ఎకరం ఎందుకు అమ్మలేకపోయారు? లులూకి ఇచ్చిన భూమి ఆక్షన్‌కు పెడితే గతంలో ఒక్కరూ ముందుకు రాలేదు. వాళ్ల మాటవింటే రాష్ట్రం నష్టపోతుంది. పెట్టుబడుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. 1995లో కంప్యూటర్ అన్నం పెడుతుందా? అని హేళన చేశారు. సైబర్ టవర్స్ నిర్మాణం తర్వాత హైదరాబాద్ రూపురేఖలు మారాయి. హాస్పిటాలిటీ, రిటైల్ రంగంలో మాగ్జిమమ్ జాబ్స్ వస్తాయి. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో 50వేల హోటల్ రూమ్‌లు రావాలని సీఎం డైరక్షన్ ఇచ్చారు. విశాఖ, తిరుపతి, కర్నూలు, అమరావతి, కాకినాడ, రాజమండ్రిలో పెద్దఎత్తున హోటల్స్ రాబోతున్నాయి. ఉద్యోగాల కల్పనే మా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో గత 14నెలల్లో పెద్దఎత్తున ఎంఎస్ఎంఇ పరిశ్రమల రిజిస్ట్రేషన్స్ జరిగాయి. త్వరలోనే ప్రోత్సాహకాలు విడుదల చేస్తాం. ఎంఎస్ఎంఇల కోసం ఒక ప్రత్యేక మోడల్ వర్కవుట్ చేయమని ముఖ్యమంత్రి చెప్పారు. ఒక నెలలో ఆ మోడల్‌ను కేబినెట్ ముందుకు తెస్తామని మంత్రి లోకేష్ వివరించారు.

## రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్లపై రాద్ధాంతం: లోకేష్

అమరావతి (చైతన్య రథం): బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నేతల ఆరోపణలపై మంత్రి లోకేష్ స్పందించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుకు మేం ఏనాడు అడ్డుపడలేదు. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలను మేం లిఫ్ట్ చేసుకుని ఉపయోగించుకుంటే తప్పేంటి? మిగులు జలాలను రాయలసీమకు తీసుకువెళ్లేవారికి ఇబ్బందిఎందుకు? ఆ మాటకొస్తే రెగ్యులేటరీ కమిటీ అప్రూవల్ లేకుండా కాళేశ్వరం ఎలా కట్టారు? కొందరు రాజకీయ స్వార్థంకోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి తెలుగువారి మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు' అని మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందించారు. 'తెలంగాణలో పెట్టుబడులను మేం ఏనాడైనా అడ్డుకున్నామా? తెలుగువారి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. తెలుగువారు నెం.1గా ఉండాలన్నదే మా లక్ష్యం.తెలుగువారి సంక్షేమం కోసమే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. రాజకీయాల కోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదు. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదించింది ఏపీ భూభాగంపైన. అక్కడొక రూల్, ఇక్కడొక రూలా? ఆంధ్రకు ఒకనీతి, తెలంగాణాకు ఒక నీతా? తెలంగాణ నీళ్లు మేం తీసుకుంటున్నామా? బనకచర్లపై పూర్తిస్థాయి చర్చ జరగాలని మేం కోరుకుంటున్నాం. నదుల అనుసంధానం అత్యవసరం. నీళ్ల కోసం యుద్ధాలు జరుగుతున్నాయి. మేము ఎవరి నీళ్లను దోచుకోవడం లేదు. గోదావరి దేవుడిచ్చిన వరం. కృష్ణా వరద నీరు తరలించి 80శాతం రిజర్వాయర్లను నింపాం. లైనింగ్ చేసి రాయలసీమకు నీళ్లు తీసుకెళ్లాం. అది మా కమిట్‌మెంట్. 94 శాతంతో ప్రజలు మాకు మ్యాండేట్ ఇచ్చారు. ప్రతిఏటా వందల టిఎంసి నీరు సముద్రంలోకి వెళుంది. మిగులు జలాలు ఉన్నప్పుడే లిఫ్ట్ చేస్తాం. తెలుగువారి ప్రయోజనాల కోసం తెలంగాణతో కలసి పనిచేస్తామని చెప్పాం. అందులో తప్పేముంది' అని మంత్రి లోకేష్ అన్నారు.

చైతన్యరథం

# సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి

- అందుకే -వికసిత్ దిశగా భారత్ పరిగెడుతోంది
- 2047నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థ ఖాయం
- రాష్ట్రాభివృద్ధికి సింగపూర్ రోడ్ మ్యాప్
- సింగపూర్ ముందుచూపు అద్భుతం, అమోఘం
- అట్టపెట్టెల్లో నోట్లకట్టలు జగన్‌కే బాగా తెలుసు
- ఎమర్జెన్సీ పరిస్థితులుంటే.. బయట తిరగగలిగేవాడా?
- మీడియా సమావేశంలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్య రథం): ఏ రాష్ట్రమైనా అభివృద్ధి సాధించాలంటే.. ఆ రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండాలని రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. స్థిరమైన ప్రభుత్వంపై విశ్వాసంతోనే పెట్టుబడిదారులు రాష్ట్రానికి వస్తారన్నారు. '2014-19 నడుమ ఐదేళ్లలో రాష్ట్రానికి ఎన్నో కంపెనీలు తెచ్చాం. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ కంపెనీల న్నింటినీ తరిమేసింది. ఇప్పుడు మేం పెట్టుబడుల కోసం వెళితే మళ్లీ వారురారని గ్యారంటీ ఇస్తారా? అని అడుగుతున్నారు. కేంద్రంలో మూడు విడతలుగా ఒకే ప్రభుత్వం ఉండటంవల్ల దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. వికసిత్ భారత్ నినాదంతో 2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా మోదీజీ పనిచేస్తున్నారు. మేం 2.4 ట్రిలియన్ డాలర్ల లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఒకే ప్రభుత్వం ఉండటం వల్లే చైనా, సింగపూర్‌వంటి దేశాలు అభివృద్ధి సాధించాయి' అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడారు.

## రాష్ట్రాభివృద్ధికి సింగపూర్ రోడ్ మ్యాప్

సింగపూర్ పర్యటన సందర్భంగా మేము అక్కడ ఒక మంత్రిని కలిశాక ఆయన ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. 2019లో ఏకపక్షంగా ఒప్పందాలు రద్దుచేశారని అందులో వాపోయారు. విజన్‌లేని వ్యక్తి.. కనీసం మంత్రిగా పనిచేయని వ్యక్తి సీఎం కావడంవల్లే రాష్ట్రం గత ఐదేళ్లలో తీవ్రంగా నష్టపోయింది. జగన్ తన హయాంలో నీకెంత, నాకెంత? అని తప్ప, పరిశ్రమలు, పెట్టుబడుల గురించి ఆలోచించలేదు. గత ప్రభుత్వంలో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్తుంటే బాధపడ్డాం. వేధింపులు తాళలేక అమర్ రాజా, హెరిటేజ్ కూడా పొరుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాయి. సింగపూర్ పారిశ్రామికవేత్తలతో జరిగిన చర్చల్లో సీఎం చంద్రబాబు 'మేము మీతో ఉన్నాం. కలిసికట్టుగా పని చేద్దామని' భరోసా ఇచ్చారు. రాష్ట్రాభివృద్ధి కోసం అద్భుతమైన రోడ్ మ్యాప్, ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేశామని భరోసా చెప్పారు. అమరావతితోపాటు ఎస్ఇజడ్‌లు, పోర్టుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు పెడతామని వారు ముందుకొచ్చారు. ప్రతి పారిశ్రామిక విప్లవం ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఏదేశం మార్పునకు సిద్ధంగా ఉంటుందో ఆ దేశం ఎక్కువ ఉద్యోగాలను సాధిస్తుంది. అందుకే కరిక్యులమ్‌లో ఏఐ అండ్ ఎంఎల్ ఉండాలని ఉన్నత విద్య ఛైర్మన్‌కు స్పష్టంగా చెప్పాం. క్వాంటమ్ కంప్యూటింగ్ తెస్తున్నాం. 1995లో ఒక్క సైబర్ టవర్‌తో హైదరాబాద్‌లో ఐటి రివల్యూషన్ మొదలైంది. ఈరోజు మైక్రోసాఫ్ట్, ఐఎస్‌బి వంటి ప్రఖ్యాత సంస్థలన్నీ అక్కడకు వచ్చాయి. చంద్రబాబు ముందు చూపువల్లే హైదరాబాద్ అంతలా అభివృద్ధి చెందింది' అని లోకేష్ గుర్తు చేశారు.

## సింగపూర్ ముందుచూపు అద్భుతం

టువాస్ పోర్టుకు వెళ్లినపుడు అక్కడ టెక్నాలజీ చూసి ఆశ్చర్యపోయాం. 2040నాటికి మిగిలిన అన్నిపోర్టులను మూసేసి టువాస్ పోర్టునుంచే జలరవాణా కార్యకలాపాలు నిర్వహించాలని వారు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. సింగపూర్‌కు స్వాతంత్ర్యం వచ్చాక లీక్వానీ గారు అక్కడి అధికారులను చైనా, ఇతరదేశాలు పంపి అధ్యయనం చేశారు. రాష్ట్రంలో కూడా ఐఎఎస్, ఐపిఎస్ లలో కెపాసిటీ బిల్డింగ్ చేయాల్సి ఉంది. వేగవంతమైన అభివృద్ధి కోసం సెక్టార్ వైజ్ ట్రైనింగ్ చేయాలని సింగపూర్ అధికారులు మాకు రోడ్ మ్యాప్ ఇచ్చారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ఎంతో నేర్చుకోవాల్సింది ఉంది, రాష్ట్రాన్ని నెం.1 చేయడమే మా లక్ష్యం.

## సెప్టెంబర్‌లో విశాఖకు టీసీఎస్

ఈ ఏడాది సెప్టెంబర్‌లో విశాఖపట్నంలో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. అక్టోబర్‌లో కాగ్నిజెంట్ వస్తుంది. ఏపీ బ్రాండ్ దెబ్బతీయడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం.. సింగపూర్‌నుంచే ఆదేశాలు ఇచ్చారు. తప్పుడు ప్రచారం వల్ల స్టార్టప్ కంపెనీలకు అనుమానాలు వస్తాయి. అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గతంలో ఆర్‌బిఐ, సెబీకి మెయిల్స్ పంపారు. ఇప్పుడు సింగపూర్‌లో మినిస్టర్స్, సెక్రటరీలకు పంపారు. నిన్న కోర్టులో కేసు వేశారు. అయితే చంద్రబాబు గురించి సింగపూర్ ప్రభుత్వానికి తెలుసు. అందుకే ఫిర్యాదులను పక్కన బెట్టారు. బాబు అంటే సింగపూర్ ప్రభుత్వానికి ఎనలేని గౌరవం. గతంలో లీక్వాని, ఎస్ఆర్ నాథన్ ఫెలోషిప్‌లకు సీఎంను ఆహ్వానించారు. భూముల విషయంలో వైసీపీ నాయకులు చెప్పినట్లు చేస్తే హెచ్‌సిఎల్ వచ్చేది కాదు. ఈరోజు అక్కడ 4,500 మంది పనిచేస్తున్నారు. పరిశ్రమలకు సంబంధించి మేం సరైన నిర్ణయమే తీసుకున్నాం. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 5వేల ఎకరాలు ఎందుకని ఆనాడు ప్రశ్నించారు. ఈరోజు భారత్‌లోనే బెస్ట్ ఎయిర్ పోర్టుగా హైదరాబాద్ తయారైంది. వందేళ్లకు సరిపడా విస్తరించే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతమున్న ఎయిర్ పోర్టు సరిపోకపోవడంతో బెంగుళూరులో రెండో ఎయిర్ పోర్టు కడుతున్నారు. ముందుచూపుతో ఆలోచించి చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు హైదరాబాద్‌లో అవుటర్ రింగ్ రోడ్డు, మెట్రో డిజైన్ చేశారు. చంద్రబాబు తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు వాటిని కొనసాగించారు. అదే హైదరాబాద్ అదృష్టం. జగన్ మాదిరిగా అక్కడ అడ్డుపడలేదు. జగన్‌లాంటి నాయకుడు ఉండటం మన రాష్ట్ర దౌర్భాగ్యం' అని లోకేష్ అసహనం వ్యక్తం చేశారు.

## పెట్టెల లెక్క జగన్‌కే బాగా తెలుసు!

లిక్కర్ కుంభకోణంలో పెద్దఎత్తున డబ్బు పట్టుబడటంపై విలేకరుల ప్రశ్నలకు మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఇందులో ఎంతమొత్తంలో చేతులు మారాయో జగన్ ను అడిగితే లెక్కలు ఇస్తారు. ఏ పెట్టెలో ఎంత డబ్బు పడుతుందో ఆయనకు బాగా తెలుసు. గత ప్రభుత్వ హయాంలో అమాయకుల ప్రాణాలు బలిగొన్న కల్తీ మద్యంపై పోరాడాం. కూటమి ప్రభుత్వం వచ్చాక పారదర్శకమైన పాలసీ తెచ్చాం. లిక్కర్ కుంభకోణంలో నగదుతోపాటు పలు ఎకౌంట్లకు చెక్ ద్వారా డబ్బులు వెళ్లినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. దేశంలో ఎక్కడైనా లిక్కర్ కంపెనీ 400 కోట్ల బంగారం కొంటుందా, లిక్కర్ బంగారంతో తయారుచేస్తారా? అవినీతి సొమ్ముతో కూడా అద్భుతమైన ఇన్వెస్ట్‌మెంట్ చేయవచ్చని నిరూపించారు. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ కు ఇదొక గొప్ప ఉదాహరణ. అదాన్ డిస్టిలరీ నుంచి పిఎల్ ఆర్ కంపెనీకి డబ్బులు వెళ్లింది, అక్కడ నుంచి జగన్ కు వెళ్లింది. డబ్బు తమ ఎకౌంట్ కు వచ్చిన మాట నిజం కాదని పెద్దిరెడ్డిని చెప్పమనండి. పిఎల్ఆర్ సంస్థ ఒక అవినీతి కంపెనీ. లిక్కర్ కంపెనీ నుంచి పిఎల్ ఆర్ కు ఎందుకు డబ్బు వెళ్లింది అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. పెద్దిరెడ్డిపై వ్యక్తిగత కక్ష ఉంటే 2014 నుంచి 19 నడుమ బయట తిరిగే వారా? తప్పు చేశారు కనుకే ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నాం.

## ఎమర్జెన్సీ పరిస్థితులుంటే బయట తిరగగలరా?

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు ఉన్నాయన్న జగన్ వ్యాఖ్యలపై లోకేష్ స్పందిస్తూ... అటువంటి పరిస్థితులే ఉంటే జగన్ బయట తిరిగే వారా? స్వేచ్ఛగా హెలీకాప్టర్ లో తిరుగుతున్నారు, ఆయనకు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నాం. నెల్లూరు జగన్ పర్యటించే ప్రాంతంలో కన్ స్ట్రక్షన్ జరుగుతుంటే మట్టిపోశారు, దానిని మాపై మాపై ఎలా రుద్దుతారు? అనంతపురం పర్యటన సమయంలో వైసిపీ వాళ్లు హెలీకాప్టర్ అద్దం పగులగొడితే 16లక్షల నష్టమొచ్చిందని అద్దెకు ఇచ్చిన సంస్థ వాపోయింది. మాజీ సిఎం బయటకు వెళితే 3వేలమందిపోలీసులను వినియోగిస్తున్నాం. సిఎం వెళ్లినా అంత భద్రత లేదు. ఈరోజు కూడా నెల్లూరు పర్యటనలో వైసిపివాళ్లు పోలీసులను కొట్టారు, మేం పోలీసులు లేకుండా చేస్తే జగన్ ఎక్కడికైనా వెళ్లగలరా? మేం ఆయన మాదిరిగా సొంత కార్యకర్తలను చంపలేదు. తల్లిపైన కేసు గెలిచాక సంబరాలు చేసుకునే ఏకైక కొడుకు జగనే మాత్రమే. తల్లి, చెల్లిపైనా ఎవరైనా కేసు పెడతారా? 2021లో వారికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్ ను లాగేసుకున్న నాయకుడు ఆయన. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేనివాడు రాష్ట్రంలో మహిళలకు ఏం న్యాయం చేస్తారు? రాజ్యాంగం అందరికీ తిరిగే స్వేచ్ఛ ఇచ్చింది. అంబేద్కర్ రాజ్యాంగాన్ని మేం అమలుచేస్తున్నాం. జగన్ పర్యటనకు వెళ్లినపుడు పోలీసులు క్రౌడ్ ను రెగ్యులేట్ చేస్తున్నారు, ఆయనపై జనం పడితే మళ్లీ మాకు సెక్యూరిటీ ఇవ్వలేదని చెబుతారు. మందు, డబ్బు ఇచ్చి జనాన్ని వారి కార్యక్రమాలకు తోలుతున్నారు. గతంలో సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జగన్ కారుకింద పడి ఒక వ్యక్తి చనిపోయారు, ఒకరు గుండెపోటుతో మరణించారు, అంబులెన్స్ లో చిక్కుకొని మరొకరు చనిపోయారు. అటువంటివి జరగకుండా రెగ్యులేట్ చేస్తే తప్పు ప్రభుత్వానిది అంటారు. జగన్ లా మేం గేట్లకు తాళ్లు కట్టడం లేదు. చంద్రబాబు ఇంటిచుట్టూ 144వ సెక్షన్ అమలు చేయడం లేదు. నేను తరచూ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నా. ప్రతిదీ సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటున్నాం. తప్పులుంటే సరిచేసుకుంటాం. చట్టాన్ని ఎవరు ఉల్లంఘించినా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. చంద్రబాబుతో సహా మా ప్రభుత్వంలో ఎవరూ చట్టాన్ని ఉల్లంఘించరు.

# కలెక్టర్లతో సీఎస్ విజయానంద్ సమీక్ష

## అన్నదాత సుఖీభవ, పీ4పై సూచనలు



అమరావతి(చైతన్యరథం): అన్నదాత సుఖీభవ, స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్, నీటి వనరుల మరమ్మతులు, పునరుద్ధరణ అంశాలపై సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. బంగారు కుటుంబాలను దత్తత చేసుకునే విషయంలో ఎవరినీ ఒత్తిడి చేయవద్దని, స్వచ్ఛందంగా ముం దుకు వచ్చే మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వాలన్నారు. ఆగస్టు 15 కల్లా నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు. ఆగస్టు 16న ఈ కార్యక్రమాన్ని భారీ స్థాయి లో ప్రారంభించే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు.

అన్నదాత సుఖీభవ కార్యక్రమం విషయంలో పలువురు జిల్లా కలెక్టర్ల సందేహాలను నివృత్తి పరిచారు. ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్ర టరీ పీయూష్ కుమార్ వర్చువల్‌గా ఈ సమావేశాలు పాల్గొని జిల్లా కలెక్టర్లు అనుసరించాల్సిన ఎస్ఓపీని వివరించారు.

## ఆగమ పాఠశాల విద్యార్థులకు తీవ్ర అస్వస్థత

- తుని ప్రభుత్వాసుపత్రి ఐసీయూలో వైద్యం
- మెరుగైన వైద్యానికి మంత్రి ఆనం ఆదేశం

అన్నవరం (చైతన్య రథం): కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో స్మార్త ఆగమ పాఠశాలలో 8మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిని తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. ఆరెంపూడి సత్రంలో మైసూరు దత్తపీఠం ఆధ్వర్యంలో నవకోటి దత్తయాగం ఈనెల 25నుంచి జరుగుతోంది. ఇందులో ఆగమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 35మంది విద్యార్థులు పాల్గొన్నారు.

అక్కడే ఆహారం తీసుకుంటున్నారు. యాగం తర్వాత కొండపైన పాఠశాలలో బస చేస్తున్నారు. వీరిలో కొంతమంది విద్యార్థులకు బుధవారం మధ్యాహ్నంనుంచి జ్వరం, వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. పూర్తిస్థాయి వైద్యం అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. కేవలం ప్రాథమిక చికిత్స అందించారు. మాత్రలు, ఇంజెక్షన్లతో సరిపెట్టారు. కొండ దిగువన దేవస్థానం ఆసుపత్రిలో గురువారం ఉదయం నుంచి చికిత్స అందించారు. పరిస్థితి మెరుగుపడకపోవడంతో తుని ఆసుపత్రికి తీసుకువచ్చారు. సమాచారం అందుకున్న డీఎంఅండ్‌హెచ్‌వో జె నరసింహ నాయక్ ఆసుపత్రికి చేరుకుని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు.

**మెరుగైన వైద్యానికి మంత్రి ఆదేశం**

అన్నవరం దేవస్థాన ఆగమ పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురైన సమాచారం తెలుసుకున్న దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ వేగంగా స్పందించారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారితో ఫోన్‌లో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం తీసుకున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలంటూ అధికారులను ఆదేశిస్తూ.. ఆరోగ్య పరిస్థితిని నిర్లక్ష్యం చేయొద్దని హెచ్చరించారు. తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే ప్రత్యేక వైద్య బృందం ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఘటనపై పూర్తి నివేదిక సమర్పించాలని దేవస్థానం అధికారులను మంత్రి రామనారాయణ ఆదేశించారు.

# జగన్ మాఫియా వల్లనే.. ప్రజల భద్రతకు ముప్పు!

రాష్ట్రంలో షార్ప్ షూటర్లు దిగారని.. వారివల్ల జగన్ భద్రతకు ముప్పువస్తుందేమోనని నీలి మీడియా ప్రచారం చేస్తున్నది. ఇది బహుశ మరో కోడికత్తి, గులకరాయిలాంటి సానుభూతి డ్రామా కావచ్చు. లేదా వేలాదిమంది ప్రాణాలు తీసిన మద్యం కుంభకోణంపై ప్రజాదృష్టి మళ్లించే డైవర్షన్ ఎత్తుగడ కావొచ్చు!

హింసా రాజకీయాలకు తెలుగుదేశం వ్యతిరేకం.కూటమికి క్రిమినల్ రాజకీయచరిత్ర లేదు. పైగా క్రిమినల్ రాజకీయ బాధిత పార్టీ టీడీపీ.

శాంతి భద్రతలు కాపాడటం ద్వారా పెట్టుబడులు ఆకర్షించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనేది చంద్రబాబు ప్రభుత్వ విధానం. అందుకే గతంలో హైదరాబాద్‌లో మత కల్లోలాలు అరికట్టి.. పెట్టుబడులు ఆకర్షించి.. సైబరాబాద్‌ను సృష్టించారు. తీవ్రవాదాన్ని అదుపుచేశారు. ఫ్యాక్షనిజాన్ని కట్టడి చేశారు.

స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047తో తెలుగు వారిని అగ్రస్థానంలో నిలపడం చంద్రబాబు సంకల్పం. అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయం పెంపొందించి ప్రజాభిమానం చూరగొనడం ద్వారానే స్వర్ణాంధ్ర సంకల్పం సాధ్యమని కూటమి విశ్వాసం. అలాగే - మాఫియాలపై చట్టపరమైన చర్యలు తీసుకుని శాంతి భద్రతలు కాపాడటం ద్వారానే స్వర్ణాంధ్ర సాకారమౌతుంది.

అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయం చేయడంలో చంద్రబాబుతో పోటీపడలేక గతంలో ఆయనపై అలిపిరిలో ల్యాండ్‌మైన్ బ్లాస్ట్ చేయించారు. బషీర్‌బాగ్ కాల్పులు జరిగే విధంగా వైఎస్ పంపిన మూకలు విధ్వంసం సృష్టించారు.పరిటాల రవిని షార్ప్ షూటర్లద్వారా హత్య చేయించారు. వివేకానందరెడ్డిని గొడ్డలితో నరికి చంపించారు. ఈ ఘాతుకాలన్నింటినీ టీడీపీ చట్ట ప్రకారం ఎదుర్కొన్నదిగానీ ప్రతి హింసకు పాల్పడలేదు.

నారా కుటుంబానికి ఫ్యాక్షన్ చరిత్ర లేదు. హత్యా రాజకీయ నేపథ్యం లేదు. మాఫియాలను చంద్రబాబు అరికట్టారేగానీ, ప్రోత్సహించలేదు.

షార్ప్ షూటర్ల ప్రచారంవెనుక కోడికత్తిలాంటి కుట్రకోణం ఏమైనా ఉందా? ప్రభుత్వం తగు దృష్టి పెట్టాలి. మాఫియా రాజకీయ నేతలు ఎంతటి ఘోరకృత్యాలకైనా పాల్పడతారు. అధికారం లేకుంటే వారు మనలేరు. రోజా బాక్స్‌లకు బాక్స్‌లు నోట్లకట్టలు దోచుకుని ఫాంహౌస్ డెన్‌లలో దాచుకోవాలంటే వారికి అధికారం కావాలి. అందుకు అగత్యాలకు పాల్పడతారు. అబద్ధపు ప్రచారాలతో పేట్రేగిపోతారు. కూటమి నేతలపై కుట్రలు కూడా చేస్తారు. కనుక -ఏపీ పోలీసు డిపార్ట్‌మెంట్‌కు ఇది ప్రత్యేక పరీక్ష.

వైకాపాలాంటి క్రిమినల్ రికార్డుగాని, దోపిడీ రికార్డుగానీ వున్న పార్టీ దేశంలో మరొకటి లేదు. ప్రత్యేకించి జగన్‌లాంటి మానసిక స్థితివున్న నేత దేశంలో మరొకరు లేరు. అతనికి ప్రజాస్వామ్య స్ఫూర్తి లేదు. ప్రజాస్వామ్యంలో ప్రత్యర్థులే ఉంటారుగానీ శత్రువులు ఉండరు. కానీ -జగన్ ఎదుటి పార్టీని శత్రు పార్టీగా చూస్తారుగానీ ప్రత్యర్థి పార్టీగా చూడరు. ఇది -ఫ్యాక్షన్ తత్వానికి ప్రతీక.


ఫ్యాక్షన్‌రాజకీయాలలో అతిగా మునిగినవారు ఒకవైపు క్రూరంగాను,రెండోవైపు అభద్రతా భావంలోనూ మునిగి తేలుతూవుంటారు. పైన పోతూ కింద చెట్టు నరికించడం ఈకోవలోనిదే!

అసాధారణ విపక్షంతో కూటమి ప్రభుత్వం పాలన చేయాల్సి వస్తున్నది. కనుక ప్రభుత్వం.. కూటమి పార్టీలు విపక్ష కుట్ర కోణాలపై ఒక కన్ను వేసి ఉండాలి.

కూటమి ప్రభుత్వం తొలి అడుగు ద్వారా ఇంటింటికి వెళ్తుంటే.. ప్రజలనుంచి విశేష స్పందన వస్తున్నది. ఆగస్టు 15వ తేదీనాటికి సూపర్ సిక్స్‌లో 5 ముఖ్యమైన పథకాలు అమలులోకి వస్తాయి. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణతో 6 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు సృష్టించబడ్డాయి. పోలవరం.. నదుల అనుసంధానం ఒకవైపు, అమరావతి పనులు మరోవైపు వేగంగా జరుగుతున్నాయి. అలాగే మాఫియాల దోపిడీలపై ప్రభుత్వ యంత్రాంగం సరైన చర్య తీసుకుంటున్నది. ఇందువల్ల -జగన్ భవిష్యత్‌కు దారులు అన్నీ మూసుకుపోతున్నవి.

వైకాపా ఇంటింటి కార్యక్రమానికి ప్రజలనుంచి స్పందన లేదు. అందువల్ల -ఆ పార్టీ నేతలు పడకేశారు. ఇందువల్ల జగన్ పర్యటనల పేరుతో మాఫియా డబ్బు కోటాను కోట్లు వెదజల్లి కూలికి జనాన్ని తోలి అరాచకం చేస్తూ లేనిది ఉన్నట్లుగా చూపే బిల్డప్ ఇస్తున్నారు. వైకాపాది వాపేగానీ బలుపు కాదు!

2029లోనేకాదు, 2034లోనూ కూటమినే ప్రజలు ఆదరిస్తారు. 2019లో జగన్‌కు ఒక్క ఛాన్స్ ఇచ్చి ఏరీతిగా తమ ధన, మాన, ప్రాణాలు, ఆస్తులకు ముప్పు తెచ్చుకున్నారో ప్రజలు మరువరుగాక మరువరు. 2029లో అధికారానికి వచ్చి రఫా రఫా చేస్తామనే జగన్ మాఫియాది గుడ్డి బెదిరింపే. రఫా రఫా నరికే వారికి ప్రజలు అధికారం ఇవ్వరుగాక ఇవ్వరు.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# అన్నదాతకు అండగా.. చంద్రన్న!

మనిషి మనుగడకు మూలస్తంభంగా నిలిచిన వాడు రైతు. నేలను దున్ని మట్టినుండి అన్నాన్ని బయటకు తీసిన తొలి శాస్త్రవేత్త రైతు. నాగటి చాళ్లలో దేశ భవితను చూపించిన తొలి దార్శనికుడు రైతు. తాను తింటూ పదిమందికి పెడుతూ అందరూ సుఖంగా బతకాలని కోరుకునే తొలి సమసమాజ సిద్ధాంతకర్త రైతు. దేశానికి అన్నంపెట్టె రైతును గౌరవంగా చూడాలని సాక్ష్యాత్తూ ఏపీ సీఎం చంద్రబాబు చెప్పడం అందుకే. ఈ ఏడాది వ్యవసాయ బడ్జెట్‌లో రూ 48,340 కోట్లు కేటాయించి వ్యవసాయానికి పెద్దపీట వేసింది కూటమి ప్రభుత్వం. ఎన్నికల హామీలో భాగమైన అన్నదాత సుఖీభవ పథకం కోసం ఏటా రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించేందుకు రూ.9,400 కోట్లు కేటాయించడం రైతులపట్ల చంద్రబాబు ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2నుంచి ప్రారంభించి అన్నదాతకు అండగా నిలవ బోతున్నారు చంద్రబాబు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన విశిష్ట పథకం అన్నదాత సుఖీభవ. ఇది నేరుగా రైతు ఖాతాకు డబ్బు వేయడంవల్ల తక్షణ ఉపశమనం కలిగించడం, వ్యవసాయాన్ని లాభదాయకం చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే. రైతు కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించడం, వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం ప్రధాన లక్ష్యం. ఈ పథకంతూ రైతుల సాగు ఖర్చులకు తక్షణ భరోసా కల్పించనున్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సుమారుగా 57 లక్షల రైతు కుటుంబాలకు ఏడాదికి రూ,20,000 ఆర్థిక సాయం అందించనున్నారు.

అన్నదాత సుఖీభవ పథకం -రైతుకు ఆర్థిక సహాయం మాత్రమే కాదు. గౌరవం, భరోసా ఇచ్చే పథకం. రైతు ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే చంద్రబాబు ధ్యేయం. సూపర్‌సిక్స్ హామీల్లో అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి రూ.20వేలను అర్హులైన రైతులకు ఇవ్వనున్నట్లు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకొన్నది.అన్నదాత సుఖీభవ విశిష్ట పథకాన్ని ఆగస్టు 2 వ తేదీ నుండి అమలు చెయ్యనున్నారు. కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్‌కు అనుసంధానంతో అమలు చెయ్యాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది..మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ.7వేల వంతున నగదును రైతుల ఖాతాల్లో జమ చెయ్యనున్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం పీఎం కిసాన్ పథ కం ద్వారా కేంద్రం ఏటా ఇచ్చే రూ.6వేలకు మరో రూ.7500 కలిపి రూ.13,500ను రైతు భరోసా పేరుతో ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.14వేలను ఇచ్చేందుకు అన్నదాత సుఖీభవ పథకం ప్రకటించింది. పీఎం కిసాన్‌తో అనుసంధానం చేసి కేంద్రం ద్వారా వచ్చే రూ.6వేలు కలిపి మొత్తం ఏడాదికి రూ.20వేలు ఇవ్వనున్నారు. కేంద్రం ఏడాదిలో మూడు విడతలుగా ఒక్కోసారి రూ.2వేల వంతున రైతుల ఖాతాల్లో జమ చేస్తుండగా. కూటమి ప్రభుత్వం కూడా రూ.14వేలను మూడు విడతలుగా అమలు చేసేందుకు ఆగస్టు 2నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల ఎంపికపై ప్రభుత్వం పెద్ద కసరత్తు చేసింది. వెబ్‌ల్యాండ్ ఆధారంగా మొత్తం రైతు కమతాలను గుర్తించి నిబంధనల ప్రకారం అర్హతను గుర్తించారు. ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకు అకౌంట్లను ఈకేవైసీ చేయించారు. రైతు కష్టాన్ని అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందించి.. వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది కూటమి ప్రభుత్వం.

అట్లాగే రైతు పచ్చగా ఉంటేనే దేశం, రాష్ట్రం పచ్చగా ఉంటుందనేది సీఎం చంద్రబాబు నమ్మకం. అందుకే నేడు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, దిగుబడులు పెంచేందుకు అత్యాధునిక వ్యవసాయ ఆవిష్కరణకు కృషి చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి సాగు రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఏఐ ద్వారా వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతులు ఆదాయాన్ని పెంచాలని ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చి లాభసాటి వ్యవసాయమే ధ్యేయంగా పనిచేస్తున్నారు చంద్రబాబు. వ్యవసాయరంగంలో సాంకేతిక విప్లవం సృష్టించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వ్యవసాయ రంగం వినూత్న ఆలోచనలు, ఆధునిక పరిజ్ఞానం కోసం ఎదురు చూస్తోంది. పంటల ఉత్పత్తికి అవసరమైన ఖర్చును తగ్గించుకునేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తెస్తున్నారు. ఉత్పత్తి ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచే అత్యాధునిక వ్యవసాయం ఆవిష్కృతం కాబోతుంది ఆంధ్రప్రదేశ్‌లో. అన్ని రంగాలపైనా కృత్రిమ మేథ చూపుతున్న ప్రభావం సంక్షోభంలోవున్న వ్యవసాయ రంగంపైనా గణనీయంగా చూపబోతుంది. గిరాకీ ఆధారంగా సాగు పద్ధతుల మార్పు మొదలుకొని, విలువ ఆధారిత ఉత్పత్తులు, అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా ఎగుమతుల పెంపునకు ఎంతగానో ఉపకరిస్తుంది.

వ్యవసాయం వాణిజ్య దిశగా పయనిస్తోన్న తరుణంలో ఏఐ వినియోగం రైతులకు ఎంతో అవసరం. మారుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకుని సాగు ఎలా చేయాలి? పంటలకు ఏ పరిమాణంలో నీటిని అందించాలి? ఏ వనరులను వినియోగించి ఖర్చు తగ్గించుకోవచ్చు. అధిక దిగుబడులు ఎలా సాధించవచ్చనే వివరాలతో ప్రెసిషన్ ఫార్మింగ్ చేసేందుకు ఏఐ ఉపకరిస్తుంది. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర వ్యవసాయ యాంత్రీకరణ చాలా తక్కువ. ఇప్పుడు చిన్న చిన్న ఏఐ ఆధారిత పరికరాలు, ఆటోమేటిక్ మెకనైజేషన్ అందుబాటులోకి వస్తున్నాయి. చిన్న కమతాల్లోనూ ఇవి మానవరహితంగా విత్తనాలు చల్లడం, కోతలు, ప్రాసెసింగ్ చేయడంతోపాటు విలువ ఆధారిత వస్తువులు ఎలా తయారు చేయవచ్చో సూచించనున్నాయి. వీటివల్ల కూలీల సమస్యను అధిగమించవచ్చు. ఏఐ ద్వారా ఇక్రిశాట్ పరిధిలోని పంటలకు సంబంధించిన తెగుళ్లు, ఇతర సమస్యలను సులభంగా తెలుసుకోవచ్చు. ఏఐ ఆధారంగా మార్కెటింగ్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటుకు అవసరమైన సమాచారం అందుబాటులో ఉంటుంది. మార్కెట్ డిమాండ్ ఆధారంగా పంటల సాగుపెంచేలా ఉపయోగపడుతుంది. గుర్తింపు ఉన్న పంటలకు బ్లాక్ చైన్ టెక్నాలజీని అనుసంధానించే విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్నారు. ఏఐ ఆధారంగా అంతర్జాతీయస్థాయిలో రైతులకు ఎప్పుడు ఏరకం పంటకు మంచి ధర వస్తుందో తెలుసుకోవచ్చు. మార్కెట్లో భవిష్యత్తులో ఏపంట ఉత్పత్తులకు ఎక్కడ గిరాకీ ఉంది? ఎంతమేర సాగు చేయాలనే అంశాలను అంచనావేసే విధానాలు అందుబాటులోకి రానున్నాయి. ఏదేమైనా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ విశిష్ట పథకాన్ని ఆగస్టు 2నుండి అమలు చెయ్యబోతున్నందుకు రైతులోకం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తోంది.

- నీరుకొండ ప్రసాద్

# సింగపూర్‌లో మంత్రి నారాయణ పర్యటన

- పలు అంశాలపై అధ్యయనం
- వేస్ట్ మేనేజ్‌మెంట్ పరిశీలన
- రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులతో సమీక్ష




సింగపూర్: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సింగపూర్ పర్యటన కొనసాగుతుంది. అమరావతి నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలపై మంత్రి నారాయణ అధ్యయనం చేస్తున్నారు. సింగపూర్ తరహా స్మార్ట్ సిటీగా అమ రావతి నిర్మించాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. దీని కోసం సింగపూర్ ప్రభుత్వం అనుసరిస్తున్న పలు విధానాలను అమరావతి కోసం ఉపయోగించుకునే ఆలోచనలో ఉంది. అమరా వతి నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తున్న మంత్రి రాజధానిని ప్రపం చంలో అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేలా సింగపూర్‌లోని బెస్ట్ ప్రాక్టీసెస్‌ను అధ్యయనం చేస్తున్నారు. గురువారం సింగపూర్‌లో పలు ప్రాంతాల్లో సీఆర్డీయే కమిషనర్ కన్నబాబుతో కలిసి అధ్యయ నం చేశారు. ఉదయం వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అధ్యయనం చేశారు. సింగపూర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ కోసం అక్కడి ప్రభుత్వం తీసుకున్న చర్యలను అక్కడి అధికారులు మంత్రికి వివరించారు. చెత్త తరలింపునకు వినియోగిస్తున్న వాహనాలను పరిశీలించారు. ఆధునిక టెక్నాలజీతో చెత్తను సేకరించి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ల కు తరలిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఆ తర్వాత సింగపూర్

**ట్రాన్స్‌పోర్ట్ అధికారులతో సమావేశం**

ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ప్రతినిధులతో సమావేశమయ్యా రు. సింగపూర్‌లో ఉపరితల రవాణా సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పన, రోడ్ల నిర్మాణం వంటివి ఈ అథారిటీ పర్యవేక్షణలో ఉంటా యి. ప్రజా రవాణా వ్యవస్థ, వాకింగ్ ట్రాక్‌లు, సైక్లింగ్ ట్రాక్‌ల నిర్మాణం కూడా ఈ అథారిటీ పరిధిలోనే ఉంటాయి. ప్రస్తుతం సింగపూర్‌లో ఉన్న రవాణా వ్యవస్థ గురించి అక్కడి అధికారులు వివరించారు. అమరావతిలో కూడా సింగపూర్ తరహాలో రోడ్ల నిర్మాణం, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు నిర్మించనుంది. ఆయా నిర్మా ణాలకు సంబంధించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం సింగపూర్ అర్బన్ రీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాల యంలో అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. సింగపూర్ అభివృద్ధికి సంబంధించి ఎప్పటికప్పుడు ఈ అథారిటీ కీలక నిర్ణ యాలు తీసుకుంటుంది. సింగపూర్‌లో భవన ప్రభుత్వ భవన నిర్మాణాలు డిజైన్లు రూపొందించడం, భూములపై పర్యవేక్షణ ఈ అథారిటీకి ఉంటుంది. రాబోయే 15 ఏళ్లకు సింగపూర్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసింది. మధ్యాహ్నం సింగపూర్‌లో జేటీసీ పౌల్ట్రీ ప్రాసెసింగ్ హబ్‌ను సందర్శించారు. లైవ్ చికెన్‌తో పాటు చికెన్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, డెలివరీ చేస్తున్న విధానాలను అధ్యయనం చేశారు. చికెన్ వ్యర్థాలతో కూడా ఇతర ఉత్పత్తులను తయారు చేస్తున్న యూనిట్‌ను పరిశీలించారు. రాష్ట్రంలో చికెన్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే యూనిట్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అనంతరం సింగపూర్‌లోని గార్డెన్స్ బై ది బేను సందర్శించారు. సింగపూర్‌లో ఉన్న అతిపెద్ద వర్టికల్ గార్డెన్ ఇది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక రకాల మొక్క లతో ఈ గార్డెన్ ఉంటుంది. ఇది క్లౌడ్ ఫారెస్ట్, ఫ్లవర్ డోమ్‌లతో ఎంతో అందంగా ఆకర్షణీయంగా సింగపూర్‌కే తలమా నికంగా ఉంటుంది. అమరావతిలో బ్యూటిఫికేషన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో సింగపూర్ వర్టికల్ గార్డెన్‌ను కూడా పరిగణ నలోకి తీసుకోవాలని మంత్రి నారాయణ నిర్ణయించారు. శుక్రవా రం కూడా సింగపూర్‌లోనే ఆయన పర్యటించనున్నారు. రాత్రికి సింగపూర్ నుంచి మలేషియా వెళ్లనున్నారు.

# హజ్ యాత్రకు దరఖాస్తు గడువు పెంపు

- యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలి
- న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్



అమరావతి(చైతన్యరథం): హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2026కు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు గడు వును ఆగస్టు 7 వరకు పొడిగించినట్లు మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో గురువారం విడుద ల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. హజ్ యాత్ర కోసం దరఖా స్తులు అన్నీ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం కోసం కేంద్ర హజ్ కమిటీ దేశవ్యాప్త ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు. హజ్ దరఖాస్తుల ఫారంలను పూరించడానికి కేంద్ర హజ్ కమిటీ మొదట జులై 31వ తేదీ వరకు గడువు నిర్ణయించిందన్నారు. హజ్‌కు వెళ్లాలనుకుని గడువులోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను పూరించని ఆంధ్రప్రదేశ్ కు చెందిన యాత్రికులంతా ఆగష్టు 7వ తేదీ వరకు గడువు పెంపు సౌలభ్యంతో విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్‌ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకుని దరఖాస్తు చేసుకో వాలని మంత్రి కోరారు. ముఖ్యంగా ఇప్పటికే హజ్ -2026కు దరఖాస్తు చేసుకున్న యాత్రికులందరూ కూడా ఎంబార్కేషన్ కేం ద్రాల ప్రాధాన్యతలో మార్పు చేసుకుని విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్‌కు వెళ్లే యాత్రికు లకు కూటమి ప్రభుత్వం మంజూరు చేసే రూ.లక్ష ఆర్థిక సాయాన్ని యాత్రికులు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా విజయవాడ కేంద్రానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి హజ్ యాత్రి కులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ఇకపైన గడువు పొడిగింపు ఉండదని, అందువల్ల హజ్ 2026 చేయదలచుకున్నవారు త్వరపడాలని మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచించారు.

## సింగపూర్ పర్యటనతో
# ఆర్థిక పునరుజ్జీవం

- పరిశ్రమల కోసం చంద్రబాబు శ్రమిస్తున్నారు
- అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం(చైతన్యరథం): సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనతో ఆర్థిక పునరుజ్జీవానికి బాట వేశారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నా రు. 'నిర్మాణం.. నూతన దిశ.. నూతన ఆశయాల వైపు నడక' ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటన రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చిన సందేశం ఇది. ప్రజల ఆకాంక్షల నెరవేర్చేలా ఆయన చూపినదారిలో ప్రతిధ్వనిస్తోంది నవ ఆంధ్ర ప్రగతిపథం. ఈ పర్యటనలో ప్రముఖ పారి శ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలోని మౌలిక రంగాలకు,విద్య,వైద్యం, పరిశ్రమ, నైపుణ్యాభివృద్ధి రంగాలకు పెట్టుబడులను ఆకర్షించేలా చర్చలు జరిపారు. కృత్రిమ మేధస్సు నుంచి పచ్చ ఇంధనానికి, నైపుణ్య వికాసం నుంచి ఆరోగ్య సంరక్షణ వరకు, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం విదేశీ పరి శ్రమల మెప్పును పొందింది. ఈ అభివృద్ధి సంకేతాలనే తట్టుకోలేక తాడేపల్లి తటాకం లో వర్షం కురిసింది. రాష్ట్రానికి మేలు జరి గితే తట్టుకోలేని ఓ వర్గం మళ్లీ కుట్రల మకుటంతో రంగంలోకి దిగింది. దేశవిదే శాల్లోని సంస్థ లకు ఏపీపై అపప్రచారం చేసేలా 200కు పైగా ఈ మెయిల్లను పంపించడం సిగ్గుచేటన్నారు.ఇది ఏపీ ప్రజ ల ఆశయాలపై దాడి అని మండిపడ్డారు. గతంలో లులూ సంస్థ, ఫ్రాంక్లిన్ వంటి ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లడానికి కారణమయ్యార న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయ కత్వంలో పారిశ్రామికవృద్ధి, మౌలిక నిర్మా ణం, యువతకు అవకాశాలు కల్పించే దుకు ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం పని చేస్తోందని వివరించారు.వైసీపీ నాయకులు అభివృద్ధికి అడ్డు తగలడం ప్రజా స్వామ్య వ్యతిరేక చర్య. ప్రజల నమ్మకాన్ని అద్దం పెట్టుకుని కుట్రలు నడిపించడమంటే రాష్ట్ర భవిష్యత్తును తుడిచి పెట్టడమే నని ఆవేదన వ్యక్తం చేశారు. విశాల దృష్టి గల నాయ కుడికి విశ్వం తోడుంటుంది. సింగపూర్ పర్యటన విజయవంతమవడం అభివృద్ధికి చిగురొత్తిన ఆశగా పేర్కొన్నారు.

# గిరిజనులను మోసగించిన వైసీపీ నేత

- సబ్సిడీ సిలిండర్లు ఇవ్వకుండా అమ్ముకున్నారు
- డీలర్‌తో కలిసి వచ్చిన డబ్బు పంచుకున్నారు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి ఫిర్యాదు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజావిన తుల కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఆర్యవైశ్య కార్పొ రేషన్ చైర్మన్ డూండి రాకేష్ అర్జీలు స్వీక రించి సమస్యల పరిష్కారానికి కృషిచేశా రు. 2014-19లో తెలుగుదేశం ప్రభు త్వం గిరిజనులకు దీపం పథకం కింద పూర్తి సబ్సిడీ గ్యాస్ కనెక్షన్లు అందించి దని అల్లూరి సీతారామరాజు జిల్లా కోయ్యూరు మండలం బుధరాళ్ల గ్రామా నికి చెందిన కునిశెట్టి చంద్రరావు తెలి పారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సబ్సిడీ సిలిండర్లను సర్పంచ్ సుమర్ల సూరిబాబు, డీలర్ సుమర్ల విజయకుమారి గిరిజనులకు ఇవ్వకుండా ఇతరులకు అమ్మి లాభంపొందారని వారి పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తన తండ్రి పేరిట సర్వే నెం.3లో ఉన్న 0.95సెంట్ల భూమిని తండ్రి మరణానం తరం తన అక్క, చెల్లెలు తన తల్లిని బెది రించి దౌర్జన్యంగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్నారని నంద్యాలజిల్లా బండి ఆత్మ కూరుమండలం చిన్నదేవళాపురం గ్రామా నికి చెందిన మంగళి రామకృష్ణ ఫిర్యాదు చేశారు. తనకు న్యాయంగా రావాల్సిన భూమి తిరిగి పొందేలా చూడాలని కోరా రు. సర్వే నెంబర్ 37/8, 9లో 40 సెంట్ల భూమి ఎన్నో ఏళ్లుగా తమ అధీనంలో ఉండగా వైసీపీ నాయకుల అండతో తహ సీల్దారు కార్యాలయంలో ఎన్నిసార్లు తిరిగి నా పాస్‌బుక్ రాకుండా అడ్డుకుంటున్నా రని విశాఖపట్నంజిల్లా ఆనందపురం మండలం గొట్టిపల్లి గ్రామా నికి చెందిన కోరాడ శ్రీను,కోరాడ అప్పారావు ఫిర్యాదు చేశారు.పాస్‌బుక్ పొందేలా అధికారులకు ఆదేశాలు జారీచేయాలని విజ్ఞప్తి చేశారు.



# భయం నీడలో జగన్‌రెడ్డి!

- అనుచిత వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ ఆగ్రహం
- పోలీస్ వ్యతిరేక వ్యాఖ్యలపై కేసు పెట్టాలని సూచన

అమరావతి (చైతన్య రథం): ఐదేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండి, నేడు గుర్తింపులేని విపక్ష నేతగా మిగిలిన జగన్‌రెడ్డి.. అధికారం కోసం అనుచిత వ్యాఖ్యలకు దిగజారుతున్నారని వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు. గురువారం నెల్లూరు జిల్లా పర్యటనలో జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన గూడుకట్టుకున్న భయాన్ని తేటతెల్లం చేస్తోందని ఎద్దేవా చేశారు. వేలకోట్ల మద్యం కుంభకోణంలో పాత్రధారులంతా బహిర్గతమై.. అసలు సూత్రధారి తేలే సమయం ఆసన్నమైన తరుణంలో జగన్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు దిగడం ఆయనలోని భయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. సిట్ దాడులలో రూ.11కోట్ల మద్యం డంపు స్వాధీనమైన దగ్గర్నుంచే జగన్‌రెడ్డిలో వణుకు ప్రారంభమైందని సత్యకుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు.

మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలకు తెగబడిన మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి జగన్ వత్తాసు పలకడం –ఆ పార్టీ అనైతిక రాజకీయాలకు అద్దం పడుతోందన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగిరీ వెలగబెట్టిన ప్రసన్నకుమార్‌రెడ్డిపై కేసులు పెట్టడం తప్పంటున్న జగన్‌రెడ్డికి.. చంద్రబాబు రాజకీయ అనుభవాన్ని విస్మరించే అరెస్టులకాండ సాగించారా? అని నిలదీశారు. సొంత పార్టీలోవున్న రఘురామ కృష్ణంరాజుపై పోలీసు జులుంకు ఆదేశించినపుడు.. ఆయన ఎంపీ అన్న విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. అప్పటి ప్రతిపక్ష నేత అచ్చన్నాయుడు, కొల్లు రవీంద్రవంటి నేతలను



అక్రమ కేసులతో వేధించినపుడు.. వారి రాజకీయ అనుభవాలు స్ఫురణకు రాలేదా? అని నిలదీశారు. పవన్ కళ్యాణ్ పర్యటనలను అక్రమంగా అడ్డుకున్నప్పుడు జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజాస్వామ్యాన్ని ఏవిధంగా పాతరేశారో ప్రజలందరికీ తెలిసిన విషయమేనని మంత్రి సత్యకుమార్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కొడాలి నాని, వల్లభనేని వంశీలను పవిత్రులుగా ప్రస్తావించడం రాష్ట్ర రాజకీయాలకే తలవొంపులని మంత్రి దుమ్మెత్తిపోశారు. దిగజారుడు వ్యాఖ్యలతో జగన్‌రెడ్డి తన రాజకీయ ప్రమాణాలకు, ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులను, ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టే విధానాలను మరోసారి వెల్లడించుకున్నారని సత్యకుమార్ వ్యాఖ్యానించారు.

ఇటీవలి కాలంలో జగన్‌రెడ్డి చేస్తోన్న అనుచిత వ్యాఖ్యలు ఆయన అంతరంగాన్ని వెల్లడిస్తోందని సత్యకుమార్ పేర్కొన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేయించిన ఘోర పాపం జగన్‌రెడ్డిని తీవ్రంగా వెంటాడుతోందని మంత్రి సత్యకుమార్ అంటూ.. అందుకే జగన్‌రెడ్డి ఆస్థిమిత వ్యాఖ్యలకు దిగుతున్నారని దుయ్యబట్టారు.

ప్రజలకు రక్షణ కల్పించే పోలీసు వ్యవస్థను ప్రజల్లో చులకన చేసి, వ్యవస్థ నైతిక స్థయిర్యాన్ని, విశ్వసనీయతను దెబ్బతీస్తోన్న జగన్‌రెడ్డి వ్యాఖ్యలను రాజద్రోహంగా పరిగణించి.. జగన్‌రెడ్డిపై కేసు నమోదు చేసే సమయం అసన్నమైందని మంత్రి సత్యకుమార్ అభిప్రాయపడ్డారు.

# నేడు గండికోట ప్రాజెక్టుకు శంకుస్థాపన

- పాల్గొననున్న సీఎం చంద్రబాబు
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- గండికోటలో ఏర్పాట్ల పరిశీలన

కడప(చైతన్యరథం): గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియాగా పిలిచే గండికోట వారసత్వ సంపదకు మహర్దశ పట్టనుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గురువారం కడప జిల్లా గండికోటలో టూరిజం ఎండీ ఆమ్రపాలితో కలిసి శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు. సభాస్థలితో పాటు గండికోటలోని జుమ్మా మసీదు, ధాన్యాగారం, పెన్నాలోయ వ్యూ పాయింట్, ఎర్రకోనేరు, మాధవ రాయస్వామి, రంగనాథ ఆలయాలు, పావురాల గోపురం, మందుగుండు సామగ్రి గిడ్డంగి, మీనార్లు, జైలు, రంగ్ మహల్ రోప్ వే పాయింట్, గుర్రపు శాలల ప్రదేశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గండికోటలోని అడ్వెంచర్ స్పోర్ట్ అకాడమీలో స్థానిక మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ ద్వారా మంజూరైన రూ.77.91 కోట్లతో గండికోట పర్యాటక ప్రాజెక్టు పనులకు సీఎం చంద్రబాబు స్వయంగా వచ్చి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.165 కోట్ల విలువైన 5 పర్యాటక ప్రాజెక్టులకు సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారని వివరించా రు. అందులో భాగంగా రూ.29.87 కోట్లతో బొర్రా గుహల సుం దరీకరణ, లైటింగ్ పనులు, పాత్ వే, ఎమినిటీస్ సెంటర్లు, ఇతర సౌకర్యాలు, బుద్ధిజంను విశ్వవ్యాప్తం చేసిన పల్నాడు జిల్లా నాగార్జు న సాగర్ ప్రాంతంలో ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ (సీబీడీడీ) కింద రూ.25 కోట్లతో చేపట్టనున్న వాటర్ స్పోర్ట్స్, బుద్ధిస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనులకు, నంద్యాల జిల్లా అహోబిలం దేవాలయంలో రూ.25 కోట్లతో ఆధునికీకరణ, సుందరీ కరణ పనులు, ఇతర వసతి సౌకర్యాలు వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. అంతేగాక ఇటీవల కేబినెట్‌లో 4 హొటళ్స్ ఆమోదం పొందగా అందులో తిరుపతి పావని హొటల్స్ బ్రాండ్ భాగస్వామి లెమన్ ట్రీ ప్రీమియర్‌తో కలిసి రూ.80 కోట్ల పెట్టుబడితో 116 రూమ్స్ ఏర్పాటు చేసి 300 మందికి ప్రత్యక్షం గా, 600 మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే ప్రాజెక్టుకు వర్చు వల్‌గా శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఇప్పటికే ఎంఓ యూ చేసుకున్నామన్నారు అనంతరం నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అద్భుతమైన వారసత్వ సంపదగా కీర్తిగాంచిన గండికోట పర్యాటక ప్రాజెక్టుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. శంకుస్థాపన అనంతరం పనులు ప్రారంభమవుతాయ న్నారు. వ్యూ పాయింట్స్, చారిత్రక, వారసత్వ కట్టడాల అభివృద్ధికి రూ.28 కోట్లు, బోటింగ్ సదుపాయాలకు రూ.1.24 కోట్లు, పర్యాటకుల సందర్శన, ఇతర అభివృద్ధికి రూ.12.73 కోట్లు, పర్యాటకుల సదుపాయాలు, సేవా కేంద్రాలకు రూ.15.11 కోట్లు, టెంట్ సిటీ అభివృద్ధికి రూ.5.05 కోట్లు, వనరుల పరిరక్షణకు రూ.2.62 కోట్లు, గార్జ్ వైభవానికి రూ.89 లక్షలు మొత్తంగా జీఎస్టీతో కలిపి రూ.77.91 కోట్లు ఖర్చు చేయ నున్నామని వివరించారు.



### యునెస్కో గుర్తింపు వచ్చేలా చర్యలు

అహోబిలం, గండికోట ప్రాంతాలకు యునెస్కో గుర్తింపు వచ్చేలా తీర్చిదిద్దాలని డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో అక్కడి సహజ శిల్ప కళా నైపుణ్యాలు, చారిత్రక కట్టడాల వైభవం చెక్కు చెదరకుం డా సుందరీకరణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఆ దిశగా తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

### గండికోటలో 5 స్టార్ హొటల్స్

గండికోట పర్యాటక ప్రాంతానికి సమీపంలో ఒబెరాయ్ గ్రూప్ 5 స్టార్ హొటల్ పెట్టేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. ఒబెరాయ్ హొటల్‌కు శుక్రవారం సీఎం చంద్రబాబు శంకుస్థాప న చేస్తారని తెలిపారు. ఏపీలో పీపీపీ విధానంలో దాదాపు 15–20 హొటల్స్‌ను తీసుకొస్తున్నామని తెలిపారు.

### పర్యాటక రంగం అభివృద్ధి: మంత్రి సవిత

జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ మంత్రి కందుల దుర్గేష్‌ను ప్రశంసించారు. గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం అభివృద్ధి కుంటుపడితే ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం, ప్రత్యేకించి పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరుగులు పెట్టిస్తున్నారన్నారు. జమ్మలమడుగు సమీపంలో గూడెంచెరువు గ్రామంలో పెన్షన్ అందించేందుకు స్వయాన ముఖ్యమంత్రి చంద్ర బాబు వస్తున్నారన్నారు. తెలుగుదేశం కార్యకర్తలతో సీఎం భేటీ అవుతారని తెలిపారు. పీ4తో పేదరిక నిర్మూలన చేయాలన్న లక్ష్యంతో ఆ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపనలో పాల్గొంటారని తెలిపారు. జేఎస్ డబ్ల్యూకు ప్రత్యేక జీవో ఇచ్చిన విషయం గుర్తుచేశారు. అంతకు ముందు మంత్రి కందుల దుర్గేష్‌కు కడప ఎయిర్ పోర్టులో జిల్లా జనసేన కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సమావేశంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ నారాయణరెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీచమైన పాలన జగన్‌రెడ్డిదే

- తనకు తానే మహాత్మునిలా ఫీలవుతున్నాడు
- జగన్ తీసుకొచ్చే యాప్‌లో అతని బాధితులదే మొదటి ఫిర్యాదు
- సొంత చెల్లి, తల్లి, సునీతే ముందుకు ఫిర్యాదు చేస్తారు
- జగన్‌పై ధ్వజమెత్తిన శాప్ ఛైర్మన్ రవినాయుడు

తిరుపతి(చైతన్యరథం): యావత్ భారత దేశంలో అత్యంత నీచంగా, క్రూరంగా రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అదికేవలం జగన్‌రెడ్డేనని శాప్ ఛైర్మన్ రవినాయుడు ఘాటుగా విమర్శించారు. అధికారమదంతో అక్రమాలు, అరాచకాలతో భూమి,ఇసుక,మైనింగ్, మెడికల్, మద్యంవంటి దందాలకు పాల్పడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది నువ్వు కాదా జగన్? అంటూ మండిపడ్డారు. దోచుకుని దాచుకున్నదే కాకుండా ముఖ్యమంత్రిగా పనిచేశాననే విషయం మరిచిపోయి రాత్రికి రాత్రే మహాత్మునిలా, గౌతమ బుద్ధునిలా ప్రవర్తిస్తే ప్రజలు నమ్ముతారనుకుంటున్నావా? అంటూ సూటిగా ప్రశ్నించారు. వైసీపీ కార్యకర్తల కోసం ప్రత్యేక యాప్ తెస్తానంటూ జగన్ విద్వేషాలను రెచ్చగొడుతూ చేసిన వ్యాఖ్యలపై తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఘాటుగా స్పందించారు. 'జగన్ నీ పాలనలో నష్టపోయిన లక్షలాది కుటుంబాలు నువ్వు తీసుకొచ్చే యాప్‌లో ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నార'ని హెచ్చరించారు. ముందుగా నీ బాబాయ్ కూతురు సునీత, నీ చెల్లి,తల్లీ కూడా నువ్వుతీసుకొచ్చే యాప్‌లో ఫిర్యాదు చేయబోతున్నారని జోస్యం చెప్పారు. వైసీపీ పాలనలో కల్తీ మద్యంవల్ల చనిపోయిన 30 వేల మందికి సంబంధించిన కుటుంబాలు ఫిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని, నువ్వు తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్, జీఓ 22ఏ కారణంగా నష్టపోయిన బాధితులందరూ ఫిర్యాదుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలన్నింటినీ ఆధారాలతో సహా అప్‌లోడ్ చేయడానికి అన్ని వర్గాల ప్రజలు, బాధితులు సిద్ధంగా ఉన్నారని రవినాయుడు హెచ్చరించారు. యాప్ పేరుతో అధికారులను భయపెట్టి ప్రభుత్వ పరిపాలనను విచ్ఛిన్నం చేసేందుకు వ్యూహాత్మకంగా కుట్రలకు పాల్పడుతున్నాడంటూ ధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వం వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతుందని, కక్షపూరితంగా వ్యవహరిస్తోందని జగన్ పదేపదే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎవరిపైనా అక్రమ కేసులు పెట్టడం లేదని, ప్రజలకు దీనిపై పూర్తి స్పష్టత ఉందని అన్నారు. జగన్ పర్యటనల వల్ల ఎవరికి ప్రయోజనమో ముందు తేలాలని రవినాయుడు డిమాండ్ చేశారు. ప్రజల్లోకి వెళ్లి సమస్యలను పరిష్కరించడం మానేసి.. చంపేయండి, నరికేయండి, రప్పా రప్పా అంటే సన్మానాలు, సత్కరాలు చేస్తారా? అని నిలదీశారు. జగన్ పర్యటనలకు ప్రభుత్వం ఎక్కడా ఆంక్షలు విధించడం లేదని, ప్రజల్లో సానుభూతి కోసం జగన్ అబద్ధాలు చెప్పడం పరిపాటేనని దుయ్యబట్టారు.

### రోజా నోరు అదుపులో పెట్టుకో..

మాజీమంత్రి రోజా వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని, సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడుతున్నారంటూ శాప్ ఛైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజా కుటుంబం ఎప్పుడైనా ప్రజాసేవ చేసిందా? అంటూ మండిపడ్డారు. ఏ రోజైనా మహిళలా ప్రవర్తించావా? అంటూ నిలదీశారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి హుందాగా ప్రజాసేవ చేస్తున్నారు కాబట్టే ఆమెకు గౌరవం, అభిమానం, ఆదరణలు లభిస్తున్నాయని, ఏనాడైనా నువ్వు ప్రజాసేవలో గౌరవంగా మెలిగిన సందర్భాలున్నాయా?అంటూ నిలదీశారు. రోజా రాజకీయాల్లో ఉన్నారంటే అది చంద్రబాబు పెట్టిన భిక్షేనన్న విషయం గుర్తెరగాలన్నారు.రోజా చేష్టలను చూస్తున్న రాష్ట్ర మహిళలు నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. ఏపీకి పరిశ్రమలు రాకుండా వైసీపీ నేతలే అడ్డుపడుతున్నారంటూ శాప్ ఛైర్మన్ మండిపడ్డారు. మీడియా సమావేశంలో తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, టీడీపీ నాయకులు రామగోపీ, శ్రీనివాస్ యాదవ్, తోట వాసుదేవ,రఫీ,రంజిత్ నాయుడు,కొట్టే హేమంత్ రాయల్, దిలీప్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న 'సుపరిపాలనలో తొలి అడుగు'


స్థానిక పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్


మోపిదేవి మండలంలో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న శ్రేణులు


యర్రగొండపాలెంలో పర్యటిస్తున్న టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎరిక్షన్‌బాబు


కొవ్వూరులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు


చిలకలూరిపేట నియోజకవర్గంలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి


రంపచోడవరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మిరాయల శిరీషదేవి


తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇస్త్రీ చేస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్


నందిగామ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే తంగిరాల


పుట్టపర్తిలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి


వినుకొండలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ ఛీప్ విప్ జీవీ


జగ్గయ్యపేటలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్


మార్కాపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి


పమిడిముక్కలలో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా


నెల్లిమర్లలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు


పాతపట్నంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు


మిడుతూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య


వేమూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు


మైదుకూరులో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుట్టా

# అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి కోసం చర్యలు

**●సాలూరు తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడి**



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు నియోజకవర్గం పరిధిలోని మక్కువ మండలంలోని డి- సిర్లం గ్రామంలో "ఇంటింటికి తెలుగుదేశం – సుపరిపాలనలో తొలిఅడుగు 4.1" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థుల నుంచి వచ్చిన ప్రజాభిప్రాయాలను అత్యంత శ్రద్ధగా గమనించిన మంత్రి... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దాకా వేగంగా పారదర్శకంగా తీసుకువచ్చే దిశగా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ప్రజల పట్ల కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోంది. ప్రతి గ్రామానికి అభివృద్ధి చేరాలి అన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం చర్యలు చేపడుతున్నాం. ప్రతి కుటుంబాన్ని సాధికారత వైపు నడిపించడమే మా లక్ష్యం." అని సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం పార్లమెంట్, పాతపట్నం నియోజకవర్గం, కొత్తూరు మెలియాపుట్టి మర్రిపాడు కె.గ్రామా పంచాయతీ పరిధిలో "సూపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రతినిధి మాధవరావు, బూత్ ఇన్‌ఛార్జ్ రామారావు, మున్నా, కామాక్షి పండా, విష్ణుపండా, యూనిట్ ఇన్‌ఛార్జ్ కిష్ణ, భాస్కరరావు పాల్గొన్నారు.

# రైతులను అన్నివిధాలా ఆదుకోవాలి



ఇచ్ఛాపురం (చైతన్యరథం): మార్కెట్ యార్డు ద్వారా రైతులకు మేలు చేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బి.అశోక్ ఈన్నారు. గొర్లెపాడు వద్ద ఇచ్ఛాపురం మార్కెట్ యార్డు చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని యత్నిస్తోందన్నారు. ఈ మేరకు మార్కెట్ యార్డు ద్వారా ఈ ప్రాంత రైతులకు ప్రయోజనం కల్పించేందుకు కార్యవర్గం ప్రయత్నించాలన్నారు. అనంతరం మార్కెట్ యార్డు ఆవరణలో చైర్మన్ మణిచంద్రప్రకాష్‌తో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాసరౌళో, జనసేన ఇన్‌చార్జి దాసరి రాజు, బాసుదేవ్ రౌళో, బి.చిన్నబాబు, బి.రమేష్, పి.కృష్ణారావు, బాసుదేవ్ ప్రధాన్ పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలందించాలి



పలాస (చైతన్యరథం): ప్రభుత్వం ఇచ్చిన పదవిని బాధ్య తగా భావించి రైతులకు మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే గౌతు శిరీష ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన పలాస పీఏసీఎస్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆమె పాల్గొని మాట్లాడారు. గత వైసీపీ పాలనలో రైతులు అన్ని విధాలుగా దగాపడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా త తొలుత వంశధార కాలువల మరమ్మతులు చేయించి శివారు ప్రాంతాలకు సాగునీరు అందేలా చేశామన్నారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్‌గా వంకల కూర్మారావుచే ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు వజ్జ బాబూరావు, పీరికట్ల విఠల్‌రావు, కుత్తుమ లక్ష్మణరావు, లొడగల కామేశ్వరరావు, దువ్వాడ శ్రీకాంత్, దువ్వాడ హేమబాబు చౌదరి, గాలి కృష్ణారావు, పీఏసీఎస్ సభ్యులు ఆర్.సుదర్శనరావు, బి.దుష్యంత్ పాల్గొన్నారు.

# ఎంపీలతో కలిసి కేంద్రమంత్రుల్ని కలిసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

**● పార్లమెంట్ ఆవరణలో సైకిల్ తొక్కిన నటసింహం**



ఢిల్లీ /అమరావతి (చైతన్యరథం): పార్లమెంటులో నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. పార్లమెంట్ ఆవరణలో విజయనగరం ఎంపీ అప్పలనాయుడు తాను రోజు పార్లమెంటుకు వచ్చే సైకిల్‌ను బాలకృష్ణకు చూపించారు. దీంతో బాలకృష్ణ కాసేపు సరదాగా ఆ సైకిల్ ఎక్కి ఫొటోలకు స్టిల్స్ ఇచ్చారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్‌ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోందని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు.

**బాలయ్యతో కేశినేని శివనాథ్ ప్రత్యేక బేటీ**

హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం పార్లమెంట్‌లో ఎంపీ కేశినేని శివనాథ్, ఇతర టీడీపీ ఎంపీలతో కలిసి పలువురు కేంద్రమంత్రుల్ని కలిశారు. కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలు, విద్యుత్‌శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీలను కలిసి హిందూపురం నియోజవకర్గం అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిందిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పలు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఎంపీ లావుకృష్ణదేవరాయులు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎంపీ ఎం.శ్రీభరత్, ఎంపీ హరీష్ మాధుర్, ఎంపీ తెన్నేటి ప్రసాద్, ఎంపీ బీకే పార్థసారథి, ఎంపీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**●కడియం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి కొండపల్లి**



కడియం (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రతా పింఛన్లు అర్హులైన వారందరికీ అందిస్తున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల, సెర్ప్, ఎన్.ఆర్.ఐ సాధికారత శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం మండల కేంద్రమైన కడియం లో గురువారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలోమంత్రి కొండపల్లి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్థానిక నేతలతో కలిసి మంత్రి కొండపల్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏడాది పానలో ప్రభుత్వ కార్యక్రమాలు వివరించి, ఏడాదిలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేస్తారో అనే అంశాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరిగారు, సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో మంత్రి కొండపల్లి ఎమ్మెల్యే గోరంట్ల చేతుల మీదుగా కొత్తగా మంజూరైన వితంతు (సౌజ్) పింఛన్లు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే భార్యకు పింఛన్ ఇచ్చే విధానాన్ని గత వైకాపా ప్రభుత్వం విస్మరించిందన్నారు. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నేపథ్యంలో 2019 నుంచి 2024 అక్టోబర్ మధ్య భర్తను కోల్పోయిన వితంతు పింఛను కోసం వేచి చూస్తున్న మహిళలకు ఈ పింఛు అందిస్తున్నామని తెలిపారు.ఐదేళ్ల పాలనలో జగన్ దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసిందేమీ లేదని అన్నారు.వైఎస్సార్సీపీ పాలనకు కూటమి ప్రభత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకుంటున్నారని తెలిపారు.

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ... జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి, అప్పుల పాలు చేశారని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రస్తావించిన వారిపై దాడులకు దిగారని విధ్యంసంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. అలానే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాధాన్యత ప్రకారం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పర్యాయపదం కూటమి ప్రభుత్వం

**●రాజమహేంద్రవరం 44వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తమ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పర్యాయ పదంగా నిలుస్తుందని, ప్రస్తుతం నగరంలో ఎక్కడ చూసినా జరుగుతున్న అభివృద్ధి పనులే అందుకు నిదర్శనం అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే సుందరమైన నగరాన్ని ప్రజలు చూస్తారని అన్నారు. స్థానిక కోరుకొండ రోడ్డులోని శ్రీ వెంకటస్వామి ఆలయ వద్ద 44వ డివిజన్లో రూ. 27 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో ఏ ప్రాంతంలో చూసినా ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజల ఆలోచనలకు తగ్గట్టు వారికి ఏ అభివృద్ధి కావాలో ఆ పనులు మాత్రమే చేయడం జరుగుతోందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలో సుమారు రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నగరాభివృద్ధే ధ్యేయంగా తాము పని చేస్తున్నామన్నారు. రాజమండ్రి సిటీలో అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రోడ్లు కాలువలు నిర్మిస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జెఎన్ రోడ్డు వంటి ప్రధాన మార్గాల్లోనే అవసరం లేక పోయినా డివైడర్లు, ఫుట్ పాత్ లు నిర్మించారని మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన పదకొండు నెలల్లో తాము మార్పు చేసి చూపించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పార్కుల అభివృద్ధి పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాజమండ్రి చరిత్ర భవిష్యత్తులో నిలిచిపోయేలా కూటమి అభివృద్ధి పనులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే బొండా ఉమా

విజయవాడ (చైతన్యరథం): పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒకపెద్ద భరోసాగా మారిందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. గురువారం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న 15 మందికి రూ.7.25 లక్షలు మంజూరైన చెక్కులను బొండ ఉమా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గత జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయాలతో వైద్యం పేదలకు అందని ద్రాక్ష లాగా మారిందని, ప్రభుత్వ వైద్యం పేదలకు దూరం చేయడంతో పాటు ప్రైవేటు కార్పొరేట్ వైద్యాన్ని అతి ఖరీదైన వైద్యంగా తయారు చేయడమే కాకుండా వ్యక్తిగత సులాభం కోసం వారిని ప్రోత్సహించి సామాన్యులకు పేదలకు ప్రైవేటు వైద్యం అందుబాటులో లేకుండా భారీగా ఖరీదైన వైద్యంగా తయారు చేయడంలో జగన్ రెడ్డి ప్రభుత్వం కీలకపాత్ర వహించిందని మండిపడ్డారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వ ఆసుపత్రులను అధునాతనమైన పరికరాలతో మంచి వైద్యం అందించడమే కాకుండా డివిజన్ల స్థాయిలో ఉన్న 14 ప్రాథమిక వైద్యశాలలలో ఉన్నతమైన డాక్టర్లను నియమించి పూర్తి స్టాఫ్‌ను ఏర్పాటు చేసి ఉచితముగా ల్యాబ్ పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తూ ప్రాథమిక వైద్యశాలలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.



# లిక్కర్ కుంభకోణంపై మాజీ మంత్రి దేవినేని ఉమా ఆగ్రహం

**●శాసనసభకు హాజరయ్యే ధైర్యం ఉందా? అంటూ సవాల్**



విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గురువారం మీడియా సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లిక్కర్ కుంభకోణం, అవినీతి ఆరోపణలు, రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులు సృష్టించడం వంటి అంశాలపై జగన్‌ను ఉమా తప్పుబట్టారు. జగన్‌మోహన్ రెడ్డి రాజకీయ ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేకుండా, బుద్ధి జ్ఞానం లేని మాటలు మాట్లాడుతున్నాడని ఉమా విమర్శించారు. "గత శాసనసభలో మహిళలను కించపరిచినందుకు రాష్ట్ర ప్రజలు వైఎస్సార్‌సీపీకి 11 సీట్లు ఇచ్చి చెప్పుతో కొట్టారు. అయినా జగన్‌లో మార్పు లేదు," అని ఆయన అన్నారు. మహిళలను అవమానించిన వైసీపీ నాయకులకు జగన్ మద్దతు ఇస్తున్నాడని, ఇది ఆయన దుర్మార్గాన్ని తెలియజేస్తుందని ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు.

**లిక్కర్ కుంభకోణంపై ఆగ్రహం**

వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన వేల కోట్ల లిక్కర్ కుంభకోణంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "లిక్కర్ కుంభకోణంలో జగన్మోహన్ రెడ్డే బిగ్ బాస్. నీ పార్టీ నాయకులు, సెక్రటరీ, నీకు సహకరించిన వారు విజయవాడ సబ్ జైల్లో ఉన్నారు," అని ఆయన అన్నారు. విచారణలో బయటపడుతున్న ఆధారాలు, అపార్ట్మెంట్లలో దాచిన 500 రూపాయల నోట్ల కట్టలు, శంషాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో స్వాధీనం చేసిన 11 కోట్ల నగదు వంటి వివరాలను ఆయన ప్రస్తావించారు. "నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలను పణంగా పెట్టిన జగన్, కాసుల కోసం ఏమైనా చేస్తాడు," అని ఉమా ఆరోపించారు.

**అవినీతి ఆరోపణలపై దాడి**

జగన్ హయాంలో ధాన్యం బకాయిలు, ఫసల్ బీమా సొమ్మును ఎగ్గొట్టినట్లు ఉమా ఆరోపించారు. "ఫసల్ బీమా మోసాన్ని కేంద్రమంత్రి పార్లమెంటులో బట్టబయలు చేశారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు ఎక్కడిది?" అని ఆయన ప్రశ్నించారు. భారతి సిమెంట్ కంపెనీలో దోచుకున్న సొమ్మును కంటైనర్లలో తరలించి, బంగారం రూపంలో మార్చి, ఇతర దేశాలకు పంపినట్లు ఉమా ఆరోపించారు. "అపార్ట్మెంట్లలో గుట్టల గుట్టలుగా దాచిన నోట్ల కట్టలు రాష్ట్ర ఖజానాకు రావాలి," అని ఆయన డిమాండ్ చేశారు.

**శాసనసభకు హాజరయ్యే ధైర్యం ఉందా?**

జగన్‌ను శాసనసభ సమావేశాలకు హాజరు కావాలని ఉమా సవాల్ విసిరారు. "నీకు దమ్ము, ధైర్యం ఉంటే, పులివెందుల శాసనసభ్యుడివైన నీవు రేపు జరిగే శాసనసభ సమావేశాలకు హాజరు కా. నీవు అడిగే ప్రతి ప్రశ్నకు కూటమి ప్రభుత్వం సమాధానం చెబుతుంది," అని ఆయన అన్నారు. జగన్ తల్లి, చెల్లెలను కోర్టుకు ఈడ్చిన దుర్మార్గుడని, అలాంటి వ్యక్తి సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని ఉమా విమర్శించారు.

**జగన్ కుట్రలపై అప్రమత్తత**

జగన్ బెంగళూరు ప్యాలెస్‌లో వ్యూహకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ, రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలు చేస్తున్నాడని ఉమా ఆరోపించారు. "ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ సింగపూర్ ప్రభుత్వానికి ఈమెయిల్స్ రాయించాడు. ఈ కుట్రలను మంత్రి నారా లోకేష్ బయటపెట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి," అని ఆయన హెచ్చరించారు.

# ప్రతి ఇంటికీ పెద్ద కొడుకు చంద్రబాబు : ఎమ్మెల్యే నసీర్

## •సుపరిపాలన-తొలి అడుగులో భాగంగా గుంటూరు 11వ వార్డులో పర్యటన



గుంటూరు (చైతన్యరథం): పింఛన్ల ద్వారా అవ్వతాతలను సీఎం చంద్రబాబు నాయుడు పెద్దకొడుకులా ఆదుకుంటున్నారని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నసీర్ వ్యాఖ్యానించారు. ఎవరి మీద ఆధారపడకుండా ప్రభుత్వం ద్వారా వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. ఆస్పత్రుల్లో వసతులు కల్పించి పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తున్నారు. అందుకే ప్రజలంతా పెద్ద మనసుతో ప్రభుత్వాన్ని అక్కున చేర్చుకుంటున్నారని అన్నారు. నగరంలోని 11వ డివిజన్‌లో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ప్రజలందరినీ పలకరిస్తూ ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు తీసుకున్నారు. సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేశ్ వంటి వారి నాయకత్వం రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలికిందని ఎమ్మెల్యే తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణం అభివృద్ధికి మైలురాయి అని పేర్కొన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క ఇటుక కూడా వేయలేదని, అభివృద్ధిపై అప్పటి నాయకులకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో ప్రజలందరికీ తెలుసు అని నసీర్ మండిపడ్డారు.

# తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన

విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. గురువారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ భారతినగర్ ఏరియాలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు ఆధ్వర్యంలో చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, గద్దె క్రాంతి కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా భారతి నగర్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి పొందు పరచిన కర పత్రాలను ప్రజలకి అందించడమే కాకుండా వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మొదటి నెలలోనే పింఛన్లు వృద్ధులకు 4 వేల



రూపాయల పెన్షన్, వికలాంగులకు 6 వేల రూపాయల పెన్షన్, తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డకు తల్లికి వందనం అందచేశామన్నారు. ప్రతి మహిళకి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నామని, అలాగే ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు కాబోతుందని కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ తెలిపారు.

# సీఎం విదేశీ పర్యటన అమరావతిని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా సాగింది : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి సింగపూర్ పర్యటన రాష్ట్రానికి పెట్టుబడులతో పాటు అమరావతి రాజధాని అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలబెట్టేందుకు సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి ప్రజల్లో విశ్వాసాన్ని కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను తెచ్చేందుకు చంద్రబాబు దృఢ సంకల్పంతో కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో విశ్వసనీయత, పారదర్శకత ఉండటం వల్లే ప్రపంచస్థాయి కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయన్నారు. ఆయన విదేశీ పర్యటనలో ఇప్పటికే అనేక బహుళస్థాయి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాల సరసన నిలబెట్టే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అమరావతి పేరును మళ్లీ అంతర్జాతీయ స్థాయిలో నిలిపేలా ముఖ్యమంత్రి విదేశాల్లో ప్రెజెంటేషన్‌లు ఇచ్చి పెట్టుబడిదారులకు రాష్ట్రం మీద మళ్లీ నమ్మకాన్ని కలిగించారన్నారు. వైసీపీ పాలనలో ఒక్క పెట్టుబడి కూడా రాష్ట్రానికి రాలేదన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర యువతకు ఉపాధి కల్పన అన్న మాటే మరిచిపోయారన్న నిజాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# జగన్ పర్యటనను వెలేసిన సింహపురి వాసులు : మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): పరామర్శల్లో "కొత్త"... కాదు కాదు "చెత్త" ఒరవడికి తెర తీసిన జగన్... మహిళలని, అదీ చెల్లి వరుస ఉన్న మహిళని పచ్చి బూతులు తిట్టిన వాడిని పరామర్శించటానికి నెల్లూరు వెళ్లిన జగన్... తన పర్యటనల ద్వారా సంఘ విద్రోహశక్తుల్ని మాత్రమే ప్రోత్సహిస్తాను అనే విషయాన్ని చెప్పకనే చెప్పినట్లయిందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. హంతకుల్ని, గంజాయి బ్యాచ్, బెట్టింగ్ బ్యాచ్, రౌడీ షీటర్లను పరామర్శించిన ప్రతిసారి పెద్దఎత్తున జనసమీకరణ చేసి అలజడి సృష్టించే ప్రయత్నం చేయడం వైసీపీకి పరిపాటుగా మారిందన్నారు. గురువారం నెల్లూరు పర్యటనలో పోలీసుల ఆంక్షలను బేఖాతర్ చేస్తూ బలప్రదర్శన చేయడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఐదేళ్ల పాలనలో మనుషుల బలహీనతను, అధికారాన్ని అడ్డంగా దుర్వినియోగం చేసి, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు, జేబులు గుల్ల చేసిన జగన్... రూ.3,500 కోట్లు దోచుకున్నారని, రాష్ట్రంలో ఇంకా మిగిలిపోయిన వనరులను దోచుకోవడానికే జగన్ ఆరాట పడుతున్నారని అన్నారు. ఈ మేరకు గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అధికారం కోల్పోవడంతో రపా రపా నరికేస్తామంటూ సమాజంలో అరాచకాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని, గంజాయి ముఠా, రౌడీషీటర్లకు నేనున్నానంటూ జగన్ అభయమిస్తూ తప్పుడు సంకేతాలు పంపుతున్నారని అన్నారు. తాజాగా నెల్లూరు పర్యటనలో అరవు తెచ్చుకున్న బ్యాచ్‌తో బలప్రదర్శన పేరుతో రెచ్చిపోయిన జగన్ అండ్ కో కు సింహపురి వాసులు షాక్ ఇచ్చారని అన్నారు. నెల్లూరులో ఎవరిని అడిగినా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంచితనం, గొప్పతనం గురించి చెబుతారని అలాంటి వ్యక్తి సతీమణి ప్రశాంతిరెడ్డిపై అసభ్యకరంగా మాట్లాడటం దారుణమన్నారు.

# బస్సు డ్రైవర్లకు, క్లీనర్లకు ఇన్సూరెన్స్ చేయించండి

## •ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సూచన



వినుకొండ (చైతన్యరథం): హైర్ బస్సుల్లో డ్రైవర్లకు, క్లీనర్ల రక్షణకు ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సూచించారు. హైర్ బస్ డ్రైవర్స్ మరియు క్లీనర్స్ యూనియన్ పదవ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఆర్టీసీ డిపో నందు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. డ్రైవర్లు, క్లీనర్ల కుటుంబాలకు రక్షణ ఉండాలని, అందుకు హెయిర్ బస్సు ఓనర్లు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయించాలని తెలిపారు. ప్రభుత్వం ఆర్టీసీ లో అనేక మార్పులు తెస్తుందని, నూతన బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నాలుగు సార్లు బస్సు చార్జీలు ఇష్టానుసారంగా పెంచారు తప్ప ఆర్టీసీ కార్మికులను, ప్రయాణికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజలపై భారాన్ని మోపారు కాబట్టే వైసీపీకి ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పారని అన్నారు. తన కంపెనీలో పని చేసే సిబ్బంది ప్రతి ఒక్కరికి తాను ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని, అలాగే జర్నలిస్టులకు, ఫోటోగ్రాఫర్లకు కూడా తాను ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందన్నారు. అలాగే హైర్ బస్సుల్లో పనిచేసే ప్రతి కార్మికునికి యజమానులు ఇన్సూరెన్స్ చేయించి ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పెయిడ్ రాజకీయాలతో రాష్ట్రప్రగతిని అడ్డుకుంటున్న జగన్

## • మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): పరామర్శలు, పలకరింపుల ముసుగులో రాష్ట్రంలో అలజడులు రేపి, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి పెట్టుబడులు రాకుండా చేయాలన్న తన పన్నాగాలు పారడం లేదన్న అక్కసు, అసూయ జగన్‌లో కనిపిస్తోందని, ఆ ద్వేషంతోనే ఆయన ప్రభుత్వంపై, పోలీస్ వ్యవస్థపై అభాండాలు వేస్తూ, దుష్ప్రచారం చేస్తున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ హైస్కూల్ నందు రూ.50లక్షల ఎంపీనిధులతో నిర్మించ తలపెట్టిన 3వ తరగతి క్లాస్ రూమ్స్ నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజతో కలిసి ప్రత్తిపాటి గురువారం శంకుస్థాపన చేశారు.

**విద్యార్థుల ప్రతిభాసామర్థ్యాలను గుర్తించి విద్యాభ్యాసం చేయండి**

శంకుస్థాపన అనంతరం పాఠశాలలోని తరగతి గదుల్ని ప్రత్తిపాటి, కృష్ణతేజ పరిశీలించి ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు చిత్తశుద్ధిలోపం లేకుండా పనిచేయాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వారికి సూచించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రుల బృందం చేపట్టిన సింగపూర్ పర్యటన ఫలప్రదమైందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబుచేస్తున్న కృషిని తట్టుకోలేకే జగన్, నెలలో రెండుమూడుసార్లు పేయింగ్ గెస్ట్ లా రాష్ట్రానికి వచ్చి స్వార్థరాజకీయాలు చేస్తున్నాడన్నారు. పేయింగ్ గెస్ట్ చేస్తున్న పెయిడ్ రాజకీయాలను ప్రజలు నమ్మడం లేదన్న ప్రత్తిపాటి, ప్రభుత్వంపై ఆయన చేస్తున్న ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలేనన్నారు. తన దోపిడీకి సహకరించిన ప్రతి ఒక్కరినీ కాపాడుకోవాలన్న దురుద్దేశంతోనే జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోల్ మోడల్ తుమ్మల బాపయ్య

గన్నవరం (చైతన్యరథం): తనతోపాటు ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి ఉన్నతికి కారణమైన రిటైర్డ్ లెక్చరర్ తుమ్మల బాపయ్య విద్యార్థులకు రోల్ మోడల్ అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. తుమ్మల బాపయ్య సంస్మరణ కార్యక్రమం విజయవాడలోని ఫన్ టైం క్లబ్‌లో గురువారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ తుమ్మల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... రసాయనశాస్త్రాన్ని చాలా చక్కగా అర్థమయ్యే రీతిలో బోధించేవారు అని గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చెప్పే వారని ఆయన బోధన వల్ల విద్యార్థులకు రసాయన శాస్త్రం అంటే ఆసక్తి కలిగేదని చెప్పారు. తుమ్మల లేరన్న నిజాన్ని జీర్ణించుకోవడం కష్టంగా ఉందని పేర్కొన్న ఆయన బాపయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# సీఎం సభకు భారీగా తరలిరావాలి

**● సభ ఏర్పాట్లను పరిశీలించి సమీక్షించిన మంత్రి డోల, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా, టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి (చైతన్యరథం): ఆగస్టు 2వ తేదీ దర్శి నియోజకవర్గం తూర్పు వీరాయపాలెం గ్రామంలో జరిగే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు నగదు విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన సభ వేదిక ఏర్పాట్లు, రైతుల సమీకరణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసేందుకు అధికారులతో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, టీడీపీ దర్శి ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి, యువ నేత కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గంలో సమీక్షలు నిర్వహించారు. గురువారం ఉదయం వీరాయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రైతులు లబ్ధిదారులు ప్రజలు హాజరై సీఎం సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# మీరు రప్పా రప్పా అంటే... మేం శాంతి శాంతి అనాలా? : కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

**● వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం**



నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనలో భాగంగా చేసిన వ్యాఖ్యలపై రూరల్ ఎమ్మెల్యే, టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందించారు. గురువారం నాడు నెల్లూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీని ముందుకు తీసుకెళు‌న్నారన్నారు. అలాంటి సీఎంను అభినందించుకున్నా ఫర్వాలేదు కానీ.. ఆయనను శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. గతంలో హెలికాప్టర్ వద్ద తోపులాట జరిగితే పోలీసుల వైఫల్యం అంటూ ప్రభుత్వంపై నిందలు వేశారని గుర్తు చేశారు. అయితే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. నెల్లూరు పర్యటన సందర్భంగా ముందస్తు చర్యలు తీసుకుంటే ఆంక్షలంటున్నారని వైసీపీ నేతల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబును బావిలో దూకాలని వైఎస్ జగన్ అంటున్నారు.. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైఎస్ జగనే బావిలో దూకాలని ధ్వజమెత్తారు. జగన్ పర్యటన సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ చెయ్యి విరగొట్టారని ఆగ్రహించారు. ప్రభుత్వాసుపత్రి గోడను సైతం కూలగొట్టారని తెలిపారు. నడి రోడ్డుపై ధర్నాలకు దిగారన్నారు. వీరందరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. అలా అయితేనే ఈ తరహా ఘటనలు పునరావృతం కావని స్పష్టం చేశారు. వైఎస్ జగన్ వెంట ఉన్న అనుచరగణం వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా కోటంరెడ్డి ఎండగట్టారు. చర్యకు ప్రతి చర్య తప్పకుండా ఉంటుందని హెచ్చరించారు. గత ఐదేళ్ల అధికారంలో ఉండి.. అన్ని వ్యవస్థలను నాశనం చేశారంటూ వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. జిల్లాలో వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులకు తాము తప్పకుండా సమాధానం ఇస్తామన్నారు.

**అన్ని రంగాల్లో పరుగులు పెడుతున్న ఏపీ**

ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడిని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ ప్రశంసించారు. రాష్ట్రానికి సీఎంగా చంద్రబాబు ఉండడం వల్లే.. ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా జీతాలు అందుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబుపై విమర్శలు చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని వైఎస్ జగన్‌కు హితబోధ చేశారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో ఎన్నో అడ్డంకులు సృష్టించారని గుర్తు చేశారు. అదే సమయంలో వైఎస్ జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా ఎన్నో నిర్ణయాలు తీసుకుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి వివరించారు. గత ఐదేళ్లలో టీడీపీ సీనియర్ల మీద ఏ విధంగా కేసులు పెట్టావో మరిచిపోయావా అంటూ వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు కోటంరెడ్డి. గతంలో అక్క, అన్నా అంటూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల చుట్టు వైఎస్ జగన్ తిరిగారన్నారు. ఆ తర్వాత వారిపై ప్రసన్నకుమార్ రెడ్డి తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో.. అతడిని వైఎస్ జగన్ వెనకేసుకు వస్తున్నాడన్నారు.

మీకు ఇంగిత జ్ఞానం ఉంటే.. సీఎం చంద్రబాబు నాయుడికి, నెల్లూరు జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వైఎస్ జగన్‌ను డిమాండ్ చేశారు. టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై జగన్ మైనింగ్ ఆరోపణలు చేశారన్నారు. ఇదే మైనింగ్ మీ తాత వైఎస్ రాజారెడ్డి సైతం చేశారని ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు గుర్తు చేశారు. గతంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీ పార్టీకి చేసిన సాయాన్ని మరిచిపోయారా? అంటూ వైఎస్ జగన్‌ను కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

# మహిళలను కించపరిచే వ్యక్తులను పరామర్శిస్తూ ఏం సందేశం ఇస్తున్నారు జగన్? : ప్రశాంతిరెడ్డి

**● ప్రసన్నను పరామర్శించి జగన్ తన స్థాయి దిగజార్చుకున్నారు**



కొవూరు (చైతన్యరథం): ప్రసన్న లాంటి విలువలు లేని నాయకులను సమర్థిస్తున్న జగన్మోహన్ మోహన్‌రెడ్డి తీరు చూస్తుంటే మరో 30 ఏళ్ళ పాటు వైసిపి అధికారం లోనికి వచ్చే అవకాశమే లేదన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. నెల్లూరు నగరం మాగుంట లే ఔట్ లోని ఆమె నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి నిజాయతీగా వ్యాపారాలు చేసే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని విమర్శిస్తావా అంటూ సూటిగా ప్రశ్నించారు. మహిళలను కించపరుస్తూ సంస్కార రహిత వాఖ్యలు చేసిన ప్రసన్నలాంటి వారిని పరామర్శించి సమాజానికి ఏం సందేశమిస్తున్నారని ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. తీర్థయాత్రలు చూసాం, జైత్రయాత్రలు, విజయయాత్రలు చూసాం, దండయాత్రలు, ఓదార్పు యాత్రలు లాంటివి కూడా చూసాం ఈ జైలు యాత్రాలేంటని ఆమె జగన్‌పై ఛలోక్తులు విసిరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురించి తెలిసి కూడా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి విపిఆర్‌ని విమర్శించడం భావ్యమా అంటూ నిలదీశారు. శాంతిభద్రతలు కాపాడే పోలీసులను అనవసరంగా ఆడి పోసుకుంటున్నారని కుటుంబాలకు దూరంగా నిద్రాహారాలు విధులు నిర్వహించే పోలీసుల పట్ల ఆమె సానుభూతి ప్రకటించారు. అనిల్, ప్రసన్న లాంటి అచ్చోసిన ఆంబోతుల వల్లే జిల్లాలో వైసీపీ తుడిచి పెట్టుకుపోయిందన్నారు. ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతల బుద్ధి మారడం లేదన్నారు. మహిళల పట్ల కనీస మర్యాద పాటించని ప్రసన్న లాంటి వారి వల్ల మహిళలు రాజకీయాలలోకి రావాలంటేనే భయపడే పరిస్థితులు వచ్చాయన్నారు. గత ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరి చేసుకుంటూ ఎంతో కష్టపడి సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కృషి చేస్తుంటే వైసీపీ నేతలు పారిశ్రామిక వేత్తలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్టాభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి సైంధవుడిలా అడ్డుపడుతుంటే నెల్లూరు జిల్లా పాలిట అనిల్, ప్రసన్న సైంధవుల్లా మారారని వైసిపి నేతలపై నిప్పులు చెరిగారు. ప్రసన్నను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ మీ తల్లో, చెల్లో, ఆవిడో రాజకీయాల్లోకొచ్చి వాళ్లపై ప్రత్యర్థులు నీలా నోరుపారేసుకుంటే నూ ఊరుకుంటావా అంటూ తన ఆవేదన వెళ్లగక్కారు.

# పరదాలు కట్టలేదని బాధపడుతున్నారా? జగన్‌రెడ్డీ

**● అధికారంలో ఉన్న ఐదేళ్లూ అక్రమ కేసులతో అరాచకం సృష్టించి ఇప్పుడు సుద్ధపూస కబుర్లా**

**● మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం): "నెల్లూరు జైలులో మంచి బాలుడు, గుణవంతుడైన కాకాణి గోవర్ధన్ రెడ్డి చూసొచ్చారు. మరోవైపు మహిళా ఎమ్మెల్యే నోరుపారేసుకుని నీచంగా మాట్లాడిన ప్రసన్నకుమార్ రెడ్డిని చాలా సేపు పరామర్శించారు. బయటకు వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడిని, కూటమి ప్రభుత్వాన్ని నోటికొచ్చినట్టు మాట్లాడారు.. జగన్ రెడ్డి మాటల్లో ఒక్కటీ నిజం లేదు" అని సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జగన్ నీచరాజకీయాలకు అమాయకులు బలి కాకూడదని పోలీసులు జాగ్రత్తలు చేపడితే నోటికొచ్చినట్టు మాట్లాడుతారా? వైసీపీ నేతలు అనుమతి పొందింది.. పరామర్శల కోసం మాత్రమే..బహిరంగ సభ కోసం కాదు. సీఎంగా జగన్మోహన్ రెడ్డి వెలగబెట్టిన రోజుల్లో ఈ మాత్రం బయటకు రావాలంటే పరదాలు కట్టాలి.. షాపులు మూసేయాలి... బ్యారికేడింగ్ చేయాలి.. చెట్లు నరకాలిపర్యటనల పేరుతో ప్రజలకు నరకం చూపిన నియంత జగన్‌రెడ్డి... ఈ రోజు మేం ప్రజలను స్వేచ్ఛగా వదిలేస్తున్నాం. పరదాలు కట్టలేదని, చెట్లు నరకలేదని, షాపులు మూయలేదని జగన్ రెడ్డి తెగ బాధపడిపోతున్నారు. అని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ దురాశ వల్లే మిథున్ రెడ్డి జైలు పాలయ్యాడు. కాలేజీ రోజుల్లో పెద్దిరెడ్డి మీద అటాక్ చేసిన వాళ్లు సర్వేపల్లి నియోజకవర్గంలో తలదాచుకున్నారు. సీఎం చంద్రబాబు వయసుకైనా జగన్ రెడ్డి గౌరవం ఇవ్వాలి కదా?. జగన్ వల్లే ఎంతో మంది ఐఏఎస్ లు, ఐపీఎస్లు జైలుకు వెళ్లారు. జగన్ సిగ్గుతో తలదించుకోవాలి. వైసీపీ అక్రమ మైనింగ్‌పై ప్రధానితో సహా అందరికి పిర్యాదు చేశాను. కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ మైనింగ్ చేశారు కాబట్టే జైల్లో ఉన్నాడు. కాకాణి రూ.150 కోట్ల అక్రమ మైనింగ్ చేశారు. జగన్ రెడ్డి ధనదాహానికి 30 వేల మంది అమాయకులు చనిపోయారు. జగన్ నర హంతకుడు. పుష్ప సినిమా తరహాలో జగన్ సొంత బ్రాండ్లు పెట్టి స్కాంకు పాల్పడ్డారు. ఇన్ని పాపాలకు ఒడిగట్టిన జగన్‌రెడ్డి ఈ రోజు నెల్లూరుకు వచ్చి కాకాణి మంచి బాలుడు అని చెప్పేందుకు చంద్రబాబు నాయుడిని తిడతారా? విలువలకు అర్థం తెలియని వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి.' అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు.

# పోసుకోలు పేర్ని... కబుర్లు కట్టిపెట్టు : బుద్ధా వెంకన్న

**● తురుకా కిషోర్ బీసీ అని ఇప్పుడు వైసీపీ నాయకులకు గుర్తుకు వచ్చిందా?**

**● మేం బీసీలం కాదా? మాపై దాడి జరిగినప్పుడు మీకు బీసీలు గుర్తుకు రాలేదా?**




విజయవాడ (చైతన్యరథం): "ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ఒక పోసుకోలు మాజీ మంత్రి పేర్ని నాని... అతను చెప్పేవన్నీ పోసుకోలు కబుర్లే... జగన్ మోహన్ రెడ్డి పేర్ని నానికి మంత్రి పదవి ఇస్తే అమాయకురాలు అయిన ఆయన భార్య పేరుపై బియ్యం స్కాం చేశాడు." అలాంటి వ్యక్తి కూడా నేడు మాపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న వ్యాఖ్యానించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మా కృష్ణా జిల్లాలో ఉన్న ఆకురౌడీలు కొడాలినాని, వల్లభనేని వంశీ, దేవినేని అవినాష్, జోగిన రమేష్‌ల వద్ద నెల నెలా పేమెంట్‌లను తీసుకుని పేర్ని నాని మాట్లాడుతున్నారని బుద్ధా వెంకన్న మండిపడ్డారు. పేర్ని నాని నీకు దమ్ముంటే బియ్యం స్కాంలో జరగలేదని నిరూపించాలి. నువ్వు బియ్యం బుక్కేసిన దొంగవి కాదా? కృష్ణా జిల్లాలోని ఆకురౌడీలందరికీ వత్తాసు పలికే పేర్ని నాని కృష్ణా జిల్లా నుంచి వెళ్లి ఇంకొక ఆకురౌడి మాచెర్లకు చెందిన తురుక కిశోర్‌కు వత్తాసు పలకడం దారుణమన్నారు. బీసీ అయిన తురుక కిశోర్‌ను అరెస్టు చేశారని పోస్కోలు నాని మాట్లాడుతున్నాడుని, నేను ఎవరిని? నేను బీసీని కాదా? మమ్మల్ని చంపితే మున్సిపల్ ఛైర్మన్ ఇస్తామని వేలం పాటపెట్టి మా తలలకు వెల పెట్టింది మీరు కాదా? అని నిలదీశారు. తురుకా కిషోర్ బీసీ అని ఇప్పుడు వైసీపీ నాయకులకు గుర్తుకు వచ్చిందా? బీసీల గురించి మాట్లాడే అర్హత పేర్ని నానికి లేదన్నారు. తురుకా కిషోర్ లాంటి రౌడీని అరెస్టు చేయడం అన్యాయం అని పేర్ని నాని అన్నాడో అప్పుడే పేర్ని నాని కౌంట్ డౌన్ మొదలైందని, త్వరలోనే పేర్ని నాని అవినీతిని బయటకు వస్తుందని జైలుకు పోవడం ఖాయమని బుద్ధా వెంకన్న హెచ్చరించారు. వైసీపీ నాయకుడు జగన్ తీసుకొచ్చిన యాప్‌లో ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు నమోదు చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని బుద్ధా వెంకన్న సూచించారు.

# పెనుకొండపై పరిటాల రవి ముద్ర చెరిగిపోదు
# ఎమ్మెల్యే పరిటాల సునీత

**●ఆయన ఎప్పటికీ గుర్తుండేలా కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం హర్షణీయం**



పెనుకొండ (చైతన్యరథం): నియోజకవర్గంపై మాజీ మంత్రి, టిడిపి నాయకులు పరిటాల రవీంద్ర ముద్ర ఎప్పటికీ చెరిగిపోదని రాప్తాడు ఎమ్మెల్యే, పరిటాల రవీంద్ర సతీమణి పరిటాల సునీత అన్నారు. పెనుకొండ కేంద్రంగా పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి సవిత వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు, శ్రేయోభిలాషులకు, టీడీపీ శ్రేణులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజు భూస్వామ్య విధానాలు, పెత్తందారులకు వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడిన నాయకుడు, అణగారిన వర్గాలకు న్యాయంచేసేందుకు పోరాడిన పోరాటాల యోధుడు, ప్రజల మధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు పరిటాల రవీంద్ర అని అన్నారు. పెనుకొండ కేంద్రంగా ఈ దౌర్జన్యాలను పరిటాల రవి ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. ఎన్నో కుటుంబాలకు ఆయన అండగా నిలిచారన్నారు. అందుకే నేటికీ ఆయన్ని ఒక దేవుడిగా కొలుస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గాల్లో ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన భావితరాలకు కూడా గుర్తుండే విధంగా పెనుకొండలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పరిటాల సునీత అన్నారు.

# సాగునీటితో రాయలసీమ రైతుల దశ మార్చాలన్నదే మా సిద్ధాంతం

**● హంద్రీనీవా కాలువ నుంచి పొలాలకు సాగు నీరు విడుదల చేసిన టీడీపీ నేతలు**



కర్నూలు (చైతన్యరథం): సాగునీటితో రాయలసీమ రైతుల దశ మార్చాలన్నది మా సిద్ధాంతం అని సీమ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తామని టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి పత్తికొండ, గుంతకల్ ఎమ్మెల్యేలు కే.ఈ శ్యామ్ కుమార్, గుమ్మనూరు జయరాం అన్నారు. కర్నూలు జిల్లా మద్దికేర మండలం ఎడవల్లి గ్రామం వద్ద హంద్రీనీవా నుండి రైతుల కోసం కాలువ విస్తీర్ణ పనుల్లో భాగంగా తూము ఏర్పాటు చేశారు. హంద్రీనీవా కాలువ నుండి టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి పత్తికొండ, గుంతకల్ ఎమ్మెల్యే లు కే ఈ శ్యాం కుమార్ గుమ్మనూరు జయరాం కలిసి హంద్రీనీవా కాలువ తూమును ప్రారంభించి గంగమ్మకు పూజలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కా రెడ్డి ఎమ్మెల్యేలు కేఈ శ్యాం కుమార్, గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... రాయలసీమ రైతుల దశ మార్చాలనేదే మా సిద్ధాంతం అని, ఇందులో భాగంగానే ఆనాడు ఎన్టీఆర్ హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టును తలపెట్టారని తెలిపారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి కరువు నేలకు నీరిచ్చామని, గత ప్రభుత్వ హయాంలో 5 ఏళ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాజెక్టు పనులు కూటమి ప్రభుత్వం రాగానే మళ్లీ పట్టాలెక్కాయని చెప్పారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను మూడు నెలల లోపు పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. ఈ ప్రాజెక్టును నిర్దేశిత కాలానికి ఎట్టిపరిస్థితుల్లో పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారని అన్నారు. ఇక కర్నూలు, అనంతపురం జిల్లాలోనీ పత్తికొండ, గుంతకల్ నియోజకవర్గ పరిధిలోని రైతులకు ఇక్కడ తూము ఏర్పాటు చేయడంతో దాదాపు 50 వేల ఎకరాల వరకు సాగునీరు మరియు గుంతకల్ నియోజకవర్గంలోని వైటి చెరువు, పాత కొత్తచెరువు, గుత్తి చెరువుకు నీరు చేరుతుందన్నారు.

# దీని ఇస్తేమా కార్యక్రమానికి సహకరించండి

కడపలో 2026 జనవరిలో జరగబోయే దీని ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై కడప జిల్లా మర్కజ్ కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డిని కలిసి చర్చించారు. ఈ సందర్భంగా, కార్యక్రమానికి అవసరమైన అన్ని అనుమతులు, సహకారాలు కల్పించే దిశగా స్వయంగా మద్దతు ఇస్తామని శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ జప్రూల్లా , మాజీ కౌన్సిలర్ హబీబుల్లా, వలీ, హాజీ, సిటీ వైస్ ప్రెసిడెంట్ లయన్ మన్సూర్ అలీ, అఫజల్ తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానం నిర్ణయమే ఫైనల్
# పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల పోటీపై ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత

కడప/పులివెందుల : పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడంపై పార్టీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో గురువారం ఉదయం నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత పాల్గొన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోటీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో జెడ్పీటీసీ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి మృతిచెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైందన్నారు. ఉప ఎన్నికల్లో పోటీపై టీడీపీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఆదేశానుసారం నడుచుకుంటామని స్పష్టంచేశారు. ఉప ఎన్నికల్లో పోటీకి టీడీపీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల బరిలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణిని గాని, ఆయన తమ్ముడిని గాని బరిలో నిలపాలని నియోజ వర్గ నేతలు, కార్యకర్తలు నిర్ణయించారన్నారు. ఇదే విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళతామని, సీఎం చంద్రబాబునాయుడు తీసుకునే నిర్ణయం మేరకు పోటీపై స్పష్టత వస్తుందని వెల్లడించారు. శుక్రవారమే నామినేషన్లకు చివరి రోజని, నేటి సాయంత్రంలోగా అధిష్టానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పాల్గొన్నారు.



**సీఎం చంద్రబాబు రాకకు అన్ని ఏర్పాట్లూ పూర్తి**

సీఎం చంద్రబాబు రాక కోసం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత తెలిపారు. జమ్మలమడుగులో పర్యటన సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా పథకం సామాజిక పెన్షన్ల పంపిణీ, పీ-4 కార్యక్రమంతో పాటు టీడీపీ క్యాడర్‌తోనూ సమావేశం కానున్నారని తెలిపారు. రూ.165 కోట్ల విలువైన పర్యాటక ప్రాజెక్టులకు కూడా సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. జమ్మలమడుగులోని ఓ రిసార్టులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, టీడీపీ నాయకులతో కలిసి సవిత మాట్లాడారు. శుక్రవారం ఒకటో తేదీ కావడంతో, జమ్మలమడుగులో సామాజిక పెన్షన్ల పంపిణీ కోసం సీఎం చంద్రబాబునాయుడు వస్తున్నారన్నారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పీ-4 మోడల్ సమావేశంలోనూ ఆయన పాల్గొంటున్నారన్నారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారని మంత్రి సవిత వెల్లడించారు.

# సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో శాసనసభ్యులు కందికుంట



కదిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని గాండ్లపెంట మండలం కటారుపల్లి క్రాస్‌లో సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కటారుపల్లి క్రాస్ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించి నీటి సమస్య లేకుండా బోరు వేయించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

# బాలయ్యతో కలిసి లోక్‌సభ స్పీకర్‌ను కలిసిన ఎంపీ పార్థసారథి



ఢిల్లీ (చైతన్యరథం): పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని మరియు కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రి, నితిన్ గడ్కరిని మరియు కేంద్ర గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రి, మనోహర్ లాల్ ఖట్టర్‌లను హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కే పార్థసారథి గురువారం కలిశారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌కు మరియు హిందూపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నందున రింగ్ రోడ్డు నిర్మాణానికి మరియు హిందూపురం పార్లమెంట్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎస్ఆర్ నిధులను విడుదల చేయాలని వారు కోరారు.

# స్మశానవాటిక సమస్యను పరిష్కరించండి
# మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్‌కు విజ్ఞప్తి



ధర్మవరం (చైతన్యరథం): స్మశాన వాటిక లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని 28వ వార్డుకు చెందిన ప్రజలు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ధర్మవరం పట్టణంలో ఆయన చేపట్టిన మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం గురువారం కూడా కొనసాగింది. 25 వ వార్డు ఎర్రగుంట సర్కిల్ పార్థసారథి నగర్ సచివాలయం వద్ద, 26వ వార్డు లక్ష్మీ చెన్నకేశవపురం సచివాలయం వద్ద, 27వ వార్డు ఇందిరమ్మ కాలనీ షాది మహల్ వద్ద, 28వ వార్డు కేతిరెడ్డి కాలనీ సచివాలయం వద్ద గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. హౌస్ మ్యాపింగ్, కొత్త రేషన్, కార్డులు పింఛన్లు ఇళ్ల స్థలాలు వంటి వాటి మీద ఎక్కువగా అర్జీలు ఇచ్చారు. స్థానిక నాయకులు ఈ సమస్యల మీద ప్రత్యేకంగా నోట్ చేసుకొని శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. అర్జీదారులతో ఓపిగ్గా మాట్లాడి కొన్ని సమస్యలకు నిర్ణీత గడువులోగానే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్నింటి సమస్యల పరిష్కారానికి సమయం పడుతుందని స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమం ఏర్పాటుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కేతిరెడ్డి కాలనీ వాసులు తమ ప్రాంతంలో స్మశాన వాటిక సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పట్టణం మధ్యలో ఉన్న స్మశాన వాటికలో కూడా స్థలం ఉండటం లేదన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని శ్రీరామ్‌కు విజ్ఞప్తి చేయగా.. కచ్చితంగా దీని గురించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి అనువైన స్థలం చూపిస్తామని హామీ ఇచ్చారు.

ఢిల్లీ-లండన్ విమానంలో సాంకేతిక సమస్య

## టేకాఫ్‌తో నిలిపివేత

దేశ రాజధాని ఢిల్లీ విమానాశ్రయం నుంచి లండన్ వెళ్లాల్సిన ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో పైలెట్లు టేకాఫ్‌ను నిలిపివేశారు. గురువారం ఢిల్లీ విమానాశ్ర యం లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఎయిరిండియా విమానంలో టెక్నికల్ ఎర్రర్ అనే అనుమానంతో సిబ్బంది టేకాఫ్‌ను నిలిపివేసి, ప్రామాణిక విధానాలను అనుసరించి ముందు జాగ్రత్త తనిఖీలు నిర్వహించారు 'జూలై 31న ఢిల్లీ నుంచి లండన్‌కు వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక సమస్య ఉందనే అనుమానం రావడంతో కాక్‌పిట్ సిబ్బంది టేకాఫ్‌ను నిలిపివేశారు. ప్రామా ణిక ఆపరేటింగ్ విధానాలను అనుసరించి ముందు జాగ్రత్త తనిఖీల కోసం విమానాన్ని తిరిగి తీసుకువచ్చారు అని ఎయి రిండియా ప్రతినిధి తెలిపారు. అలాగే ప్రయాణికులను వీలైనంత త్వరగా లండన్‌కు తరలించేందుకు ప్రత్యామ్నాయ విమానాన్ని సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఆలస్యం వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడానికి ఎయిరిండియా సిబ్బంది ప్రయాణికులకు అన్ని రకాల మద్దతును, సంరక్షణను అందిస్తున్నారని సంస్థ ప్రతినిధి తెలిపారు. ప్రయాణీకుల భద్రత, శ్రేయస్సు తమకు అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ విమా నాన్ని వీలైనంత త్వరగా సిద్ధం చేస్తామని తెలిపారు.

రోహింగ్యాలు.. చొరబాటుదారులా?

## శరణార్థులా?

కేంద్రానికి సుప్రీంకోర్టు ప్రశ్న

ఢిల్లీ: రోహింగ్యాల విషయమై సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆసక్తికర ప్రశ్నలు అడిగింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. రోహిం గ్యాలు శరణార్థులుగా ప్రకటించేందుకు అర్హులేనా? అని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.. అసలు రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేల్చాలని ఆదేశించింది. ఒక వేళ రోహిం గ్యాలు చొరబాటుదారులైతే బహిష్కరిస్తున్నారా అని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, రోహింగ్యాల బహిష్కరణకు కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న చర్యలేంటని కూడా అత్యున్నత న్యాయస్థానం కేంద్రాన్ని కోరింది. న్యాయమూర్తులు సూర్య కాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్ కోటిస్వార్ సింగ్ లతో కూడి న బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒక వేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే, వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీంకోర్టు ప్రశ్నించిం ది. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని పిటిషనర్ల తరపున న్యాయవాది, న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది. ప్రతి బుధవారం వీటిని విచారించేందుకు సమయాన్ని కేటాయిస్తామని పేర్కొంది. కాగా, రోహింగ్యాలు దేశంలో 12 రాష్ట్రాల్లో నివసిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ, ఢిల్లీ, యూపీ, వెస్ట్ బెంగాల్, తమిళనాడులో అధికంగా, మరికొన్ని రాష్ట్రాల్లో తక్కువగా రోహింగ్యాలు ఉన్నట్టు సమాచారం.



# ధర్మస్థలలో బయటపడుతున్న శవాలు

- దేశాన్ని కుదుపుతున్న మహిళల హత్యలు
- అందిన ఫిర్యాదుతో పూడ్చిన చోట తవ్వకాలు
- సిట్ దర్యాప్తు ముమ్మరం





ధర్మస్థల.. ఇదే ఇప్పుడు దేశంలో హాట్ టాపిక్. నా చేతులతో నేను కొన్ని వందల శవాలను ధర్మస్థలలో అనేక చోట్ల పూడ్చిపెట్టా ను. మహిళలు, బడికి వెళ్లే అమ్మాయిల శవాలు కూడా ఉన్నాయి. ప్రాణభయంతో ఆ పనిచేశాను..అంటూ జూలై 3వ తేదీన కర్ణాటక మంగళూరు దగ్గరలోని ధర్మస్థల పోలీసుస్టేషన్‌లో గుర్తు తెలియని ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు భారతదేశాన్ని ఉలిక్కి పడేలా చేసిన సంగతి తెలిసిందే. కర్నాటకలో చోటుకున్న ఈ అంశంపై యావత్ దేశం ఆసక్తిగా చూస్తోంది. దీనిపై సిట్(స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం) దర్యాప్తును ముమ్మరం చేసింది. గురువారం కూడా కొన్ని అవశే షాలు బయటపడ్డాయి.

### అందరి చూపు ఒకే చోట!

దీంతో బెంగళూరు ప్రభుత్వం ధర్మస్థల ఘటనలపై సిట్‌ను ఏర్పాటు చేసి దర్యాప్తుకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సిట్ విచా రణ ధర్మస్థలలో మొన్నటి నుంచి కొనసాగుతోంది. మూడవ రోజైన ఇవాళ మృతదేహాలు పాతిపెట్టినట్లు చెప్పిన ప్రాంతాల్లో, ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తిని దగ్గర పెట్టుకుని తవ్వకాలు సాగిస్తున్నారు. ఫిర్యాదు దారుడు చెప్పిన 15 ప్రాంతాల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. నేడు నాలుగు ప్రాంతాల్లో సిట్ తవ్వకాలు జరుపుతోంది. మొదటిరోజు ఒక ప్రాంతంలో, రెండవ రోజు నాలుగు ప్రాంతాల్లో ఇప్పటికే తవ్వ కాలు జరిపారు. ఆరు నుంచి ఏడు అడుగుల మేర తవ్వకాలు చేపట్టామని సిట్ అధికారులు చెబుతున్నారు. 5 ప్రాంతాల్లో ఇప్పటి వరకూ తవ్వకాలు జరిపినా ఎలాంటి ఆధారాలు లభించలేదు. అయితే ఇవాళ ఈ కేసులో బ్రేక్ త్రూ వచ్చింది. గురువారం ధర్మ స్థలలో 6వ పాయింట్ వద్ద అస్థిపంజరం లభ్యం కావడంతో పాటు, కొన్ని మానవ అవశేషాలు లభ్యం కావడంతో మరింత లోతుకు తవ్వేందుకు నిర్ణయం తీసుకుని ముందుకు సాగుతున్నా రు. భారీ భద్రత మధ్య మూడో రోజు తవ్వకాలు కొనసాగుతు న్నాయి. చిన్నపాటి యంత్రాలు, డాగ్ స్క్వాడ్ సాయంతో తవ్వకాలు నిర్వహిస్తున్నారు. అధికారుల సమక్షంలో 30 మంది కూలీలతో తవ్వకాలు జరుపుతున్నారు.

మాలేగావ్ బాంబు పేలుడు కేసు..

## ఏడుగురు నిర్దోషులుగా విడుదల



16 ఏళ్ల తర్వాత ఎన్ఐఏ కోర్టు తీర్పు

మహారాష్ట్ర మాలేగావ్ పట్టణంలో 2008లో సంచల నం రేపిన ఘోర బాంబు పేలుడు కేసులో ముంబై ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు సం చలన తీర్పు వెలువరిం చింది. దాదాపు 17 ఏళ్ల విచారణ తరువాత గురు వారం ఈ కేసులో నిందితులుగా ఉన్న ఏడుగురినీ కోర్టు నిర్దోషులుగా ప్రకటించి విడుదల చేసింది. ఈ ఘటనలో ఆరుగు రు మరణించగా, 100 మందికి పైగా గాయపడ్డారు. మాజీ బీజేపీ ఎంపీ ప్రగ్యాసింగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్ పురోహిత్‌తో సహా రమేష్ ఉపాధ్యాయ, అజయ్ రాహిర్కర్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరంతా అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం, భారతీ య శిక్షా స్మృతి కింద అభి యోగాలను ఎదుర్కొన్నారు.

### కోర్టు ఏం చెప్పింది?

ప్రత్యేక న్యాయమూర్తి ఏకే లాహోటి తీర్పు వెలువరిస్తూ, ప్రాసి క్యూషన్ అనేక కీలక అంశాలను నిరూపించడంలో విఫల మైందని స్పష్టం చేశారు. బాంబు మోటార్‌సైకిల్‌పై ఉంచబడిందని నిర్ధారిం చే ఆధారాలు లేవని, పేలుడు పరికరం వేరే చోట ఉంచి ఉండ వచ్చని కోర్టు పేర్కొంది. ఆర్‌డీఎక్స్‌ను కాశ్మీర్ నుంచి తీసుకొచ్చిన ట్లు ఎటువంటి ఆధారాలు లభించలేదు. మోటార్‌సైకిల్‌ను ఎవరు పార్క్ చేశారు, అది అక్కడికి ఎలా వచ్చింది అనే విషయంపై కూడా స్పష్టత లేదు.

### సాక్షుల వాంగ్మూలాలు కూడా..

ప్రాసిక్యూషన్ ఏదైనా కుట్ర సమావేశాలు జరిగాయని కూడా నిరూపించలేకపోయింది. యూఏపీఏ చట్టం కింద అభియోగాలు విధించడానికి ఇచ్చిన అనుమతి కూడా తప్పుగా ఉందని కోర్టు తెలి పింది. సాక్షుల వాంగ్మూలాలు అస్పష్టంగా, వైరుధ్యంగా ఉన్నాయి. ఏ మతం ఉగ్రవాదాన్ని సమర్థించదని న్యాయమూర్తి తెలిపారు. కల్నల్ పురోహిత్ బాంబును తయారు చేశాడని లేదా సాధ్వీ ప్రగ్యా బైక్ పేలుడులో ఉపయోగించబడిందని నిరూపించే ఆధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది.

### తీర్పు ప్రాముఖ్యత

తగినంత నమ్మదగిన ఆధారాలు లేనందున, నిందితులందరికీ ప్రయోజనం ఇస్తూ కోర్టు వారిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ తీర్పు దర్యాప్తు సంస్థలపై మరిన్ని ప్రశ్నలను లేవనెత్తింది. ఎన్ఐఏ తీవ్రమైన శిక్షను కోరినప్పటికీ, ఆధారాల లోపం వల్ల నిందితులు విడుదలయ్యారు. ఈ తీర్పు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాం శంగా మారింది. దర్యాప్తు ప్రక్రియలో కచ్చితత్వం, ఆధారాల సేకరణ ఈ కేసు ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేసింది.

## ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

చెన్నై: తమిళ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఎన్డీయేనుంచి వైదొలగారు. ఈ మేరకు మాజీ మంత్రి, సెల్వంకు నమ్మినబంటు రామచంద్రన్ ప్రకటించారు. ఆయన ప్రకటిస్తున్న సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు. మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది.

ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం. ఎన్డీయే కూటమితో పూర్తిగా సంబంధాలు తెంచుకున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పన్నీర్ సెల్వం రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. పొత్తుల గురించి ఇప్పుడు ప్రస్తావించాల్సిన సమయం కాదని, ఎన్నికల ముంగిట ఆ అంశం గురించి మాట్లాడతామని అన్నారు.

## చిన్న పిల్లలను తగలబెట్టిన దుండగులు

బీహార్‌లో క్రూరమైన ఘటన

బీహార్‌లో అత్యంత క్రూరమైన సంఘటన ఒకటి చోటు చేసుకుంది. గుర్తుతెలియని కొందరు మృగాళ్లు ఇద్దరు చిన్నారుల ను దారుణంగా చంపేశారు. ఇంట్లోనే వారిని తగలబెట్టారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే..పాట్నాకు చెందిన ఓ మహిళ ఏఐఐఎమ్ఎస్‌లో నర్సుగా పనిచేస్తోంది. ఆమెకు ఇద్దరు పిల్లలు అన్ష్, అంజలి ఉన్నారు. రోజూలాగే ఆమె పిల్లల్ని తయారు చేసి స్కూలుకు పంపింది. తను ఆస్పత్రికి వెళ్లిపోయింది. స్కూలు అయిపోయిన తర్వాత పిల్లలు నేరుగా ఇంటికి వచ్చారు. అయితే గుర్తు తెలియని కొం దరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. పిల్లలతో దారుణంగా ప్రవ ర్తించారు. వారిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఆ వెంటనే అక్కడినుంచి పారిపోయారు. ఇంట్లోంచి పిల్లల అరుపులు, మం టలు వస్తుండటంతో పొరిగిళ్ల వారు ఇంటి దగ్గరకు వచ్చారు. మంటల్లో కాలిపోతున్న పిల్లల్ని కాపాడే ప్రయత్నం చేశారు. లాభం లేకపోయింది. తీవ్రగాయాల కారణంగా వారు చనిపో యారు. ఈ సమాచారం పిల్లల తల్లితో పాటు పోలీసులకు కూడా వెళ్లింది. తల్లి ఆస్పత్రి నుంచి పరుగులు పెట్టుకుంటూ ఇంటికి వచ్చింది. విగతజీవులుగా నేలపై పడున్న పిల్లల్ని చూస్తూ.. గుండెలు బద్దలయ్యేలా వెక్కి వెక్కి ఏడ్చింది. సంఘట నా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# పాక్‌తో ట్రేడ్ డీల్ కుదిరింది!

- చమురు నిల్వలపై కలిసి పనిచేస్తాం..
- ఏమో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు
- ట్రూత్ సోషల్ పోస్టులో ట్రంప్ అతి వ్యాఖ్యలు



పాకిస్థాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్టు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రేడ్ డీల్స్ గురించి ట్రంప్ ట్రూత్ సోషల్ పోస్టు పెట్టారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పని చేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే ప్రక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగపడుతుందన్నారు.

### మోదీ మంచి స్నేహితుడే.. కానీ!

టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా,డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్ట ంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు.

అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తుందని ట్రంప్ ఆరోపించారు. ఈసందర్భంగా అది మిత్ర దేశమైనప్పటికీ.. 25శాతం సుంకం విధిస్తున్నట్టు ప్రకటించారు. ఇది ఆగస్టు 1నుంచి అమల్లోకి వస్తుందన్నారు. దీనికి అదనంగా పెనాల్టీలు కూడా ఉంటాయన్నారు. ఈ క్రమంలోనే రష్యానుంచి భారీగా సైనిక ఉత్పత్తులు, చమురు కొనుగోలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. రష్యాతో వాణిజ్యం కారణంగా 25శాతం సుంకాలతోపాటు పెనాల్టీ విధిస్తున్నట్టు తెలిపారు. ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్టు భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

### 'వాళ్ల బంధంతో నాకు సంబంధం లేదు'

భారత దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడమే అందుకు కారణమని కూడా అన్నారు. తాజాగా రష్యా, భారత్‌లను ఉద్దేశిస్తూ ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ట్రూత్ సోషల్లో ఆయన ఓ పోస్టు పెట్టారు. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నాం. ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుందని ఆరోపించారు. ఈసందర్భంగా రష్యా, యూఎస్‌లు కలిసి ఎలాంటి వ్యాపారం చేయట్లేదని ట్రంప్ స్పష్టంచేశారు. అనంతరం ఆ దేశ మాజీ అధ్యక్షుడు దిమిత్రి మద్వెదేవ్‌పై విరుచుకుపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతుందని, అది యుద్ధానికి దారితీయొచ్చని దిమిత్రి హెచ్చరించడంపై ట్రంప్ స్పందిస్తూ.. ఆయన ఇంకా అధ్యక్షుడిననే అనుకుంటున్నారని విమర్శించారు. ఆయన ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారని హెచ్చరించారు.

## 'డెడ్ హ్యాండ్'తో డేంజర్

### డొనాల్డ్ ట్రంప్‌నకు మెద్వెదేవ్ కౌంటర్

భారత్- రష్యాల ఆర్థిక వ్యవస్థలు మరింత పతనమవుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించడంపై రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్ మండిపడ్డారు. అలాంటి వారితో ప్రమాదం పొంచివుందన్న విషయాన్ని విస్మరించకూడదని హెచ్చరించారు. ఇందుకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు, రష్యా మాజీ అధ్యక్షుల మధ్య సోషల్ మీడియాలో మాటల యుద్ధం సాగింది. భారత్‌పై 25శాతం విధించిన సుంకాలు ఆగస్టు 1నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించిన ట్రంప్.. రష్యాతో సన్నిహిత సంబంధాలపై విరుచుకుపడ్డారు. ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా భద్రతా మండలి ఉప చైర్మన్‌గా ఉన్న దిమిత్రి మెద్వెదెవ్ కౌంటర్ ఇచ్చారు. సోవియట్ కాలంనాటి ఆటోమేటిక్ అణ్వాయుధ సామర్థ్యాలు కలిగి ఉందన్న విషయాన్ని అమెరికా అధ్యక్షుడు గుర్తించుకోవాలన్నారు. ఓ మాజీ అధ్యక్షుడి మాటలకు అమెరికా అధ్యక్షుడు వణికిపోతున్నారన్నారు. భారత్-రష్యా పతనమైన ఆర్థిక వ్యవస్థలుగా పేర్కొనడంపైనా మెద్వదెవ్ స్పందిస్తూ.. 'ది వాకింగ్ డెడ్ చిత్రాలను గుర్తించుకోవాలని, అవి ఎంత ప్రమాదకరమో ఆలోచించుకోవాలన్నారు. రష్యా.. ఇజ్రాయెల్ లేదా ఇరాన్ మాదిరిగా కాదని, ప్రతి హెచ్చరిక కూడా ముప్పేనన్నారు. యుద్ధంవైపు ఓ అడుగు అని పేర్కొన్నారు. రష్యా వార్తాసంస్థ టాస్ ప్రకారం.. 'డెడ్ హ్యాండ్' అనే పదం పాశ్చాత్య దేశాల్లో కోల్డ్‌వార్ కాలంలో వాడేవారు. అప్పట్లో అణు నిరోధక వ్యవస్థకు సూచిక. యూఎస్‌ఎస్‌ఆర్‌పై ఏదైనా దాడి జరిగితే ప్రతీకారంగా ఈ ఆటోమేటిక్ వ్యవస్థ తక్షణమే స్పందించేందుకు దీన్ని రూపొందించారు.

# వరదపాలైన బంగారం

### రూ.12 కోట్ల నష్టం.. వెతికేందుకు ఎగబడిన జనం

చైనాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చాలాచోట్ల మెరుపు వరదలు సంభవించాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లో వరదల కారణంగా ఓ నగల దుకాణంలో నుంచి బంగారం, వెండి ఆభరణాలు కొట్టుకుపోయాయి. దీంతో వాటిని వెతికేందుకు వీధుల్లో స్థానికులు పోటీపడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

షాంగ్జీ ప్రావిన్స్‌లోని వుచి కౌంటీలో జులై 25న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతం సముద్రతీరానికి సమీపంలో ఉంటుంది. ఇక్కడ స్థానికంగా ఉన్న లావో ఫెంగ్జియాంగ్ ఆభరణాల దుకాణాన్ని ఎప్పటిలాగే ఉదయం సిబ్బంది తెరిచారు. అప్పటికే భారీ వర్షాలతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. చూస్తుండగానే వరద నీరు దుకాణంలోకి చొచ్చుకొచ్చింది. వరద ఉద్ధృతి పెరగడంతో కళ్లముందే దుకాణంలోని నగలు, సేఫ్ బాక్స్ కొట్టుకుపోయాయి.

కొట్టుకుపోయిన వాటిల్లో బంగారు హారాలు, గాజులు, ఉంగరాలు, చెవి దుద్దులు, వజ్రపు ఉంగరాలు, వెండి ఆభరణాలు ఉన్నట్టు దుకాణ యజమాని తెలిపారు. సేఫ్ బాక్సుల్లో రీసైకిల్ చేసిన బంగారంతోపాటు భారీగా నగదు కూడా ఉన్నట్టు పేర్కొన్నారు. దాదాపు 20 కిలోల బంగారం, నగదు గల్లంతైనట్టు తెలిపారు. వీటి విలువ 10 మిలియన్ యువాన్లు (అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12కోట్ల పైమాటే) ఉంటుందని వెల్లడించారు.

బంగారం కొట్టుకుపోయిన విషయం తెలియగానే స్థానికులు పెద్దఎత్తున వీధుల్లోకి చేరి బంగారం కోసం వెతకడం ప్రారంభించారు. కొందరు స్వచ్ఛందంగా తమకు దొరికిన ఆభరణాలను వెనక్కి ఇచ్చేశారని దుకాణ యజమాని తెలిపారు. ఇప్పటివరకు కేజీ బంగారం తమ వద్దకు చేరిందన్నారు. రోజులు గడుస్తున్నా మిగతా బంగారం కోసం స్థానికులు వెతుకుతూనే ఉన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.





## డెల్టా ఎయిర్‌లైన్స్ విమానంలో కుదుపులు

### మినియాపోలిస్‌లో అత్యవసర ల్యాండింగ్

డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం కుదుపులకు లోనవ్వడంతో అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. బుధవారం డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన డిఎల్56 విమానం సాల్ట్ లేక్ సిటీనుంచి ఆమ్‌స్టర్‌డామ్‌కు బయలుదేరింది. టేకాఫ్ తీసుకున్న కొద్ది సేపటికే విమానం ఒక్కసారిగా కుదుపులకు లోనైంది. దీంతో విమానాన్ని మినియా పొలిస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటనలో 25మందికి పైగా ప్రయాణికులకు గాయాలైనట్టు తెలుస్తోంది. దీంతో వెంటనే వైద్యసిబ్బంది క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఘటన సమయంలో విమానంలో 275 మంది ప్రయాణికులు, 13మంది సిబ్బంది ఉన్నట్టు తెలుస్తోంది. డెల్టా ఎయిర్‌లైన్స్ కూడా దీన్ని ధ్రువీకరించింది. అయితే ఈ కుదుపులకుగల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారని తెలిపింది. ఇక, విమానంలో కుదుపులు చోటుచేసుకున్నప్పుడు ప్రయాణికులకు గాయాలవడం చాలా అరుదు. అయితే, ప్రస్తుత వాతావరణంలో మార్పుల కారణంగా ఇవి సాధారణంగా మారిపోయాయని నిపుణులుపేర్కొంటున్నారు. 2024లో సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం కూడా కుదుపులకు గురైంది. ఈ క్రమంలో ప్రయాణికుల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. దశాబ్దాల కాలంలో కుదుపులకు గురై మరణించిన మొదటి వ్యక్తి ఆయనే.

## ఆమె నవ్వే ఆమె ప్రాణం

### నటి సింథియా నోటికి 16.5 కోట్ల ఇన్స్యూరెన్స్



బ్రిటిష్ నటి, సింగర్ సింథియా ఎరివో తన నోటికి బీమా చేయించుకుని సంచలనం రేపారు. ఎంతో ఇష్టమైన తన నవ్వు కోసం ఏకంగా రూ.16.5కోట్లు ఖర్చు పెట్టారట. మీడియా కథనాలప్రకారం..మౌత్వాష్ బ్రాండ్ లిస్టెరిన్ నిర్వహిస్తోన్న 'వాష్ యువర్ మౌత్ కార్యక్రమానికి ఈమె ప్రచారకర్తగా ఉన్నారు.అలాగే నోటి శుభ్రతకు ఆమె అత్యంత ప్రాధాన్యమిస్తారు. తన నవ్వు,గొంతుకున్న ప్రత్యేకత కారణంగానే వృత్తి, వ్యక్తిగత జీవితంలో రాణిస్తున్నానని వెల్లడించారు. ఇక, ఆమె వేదిక ఎక్కేముందు ప్రతిసారీ బ్రష్ చేసుకొని, మౌత్ వాష్ వాడుతుంటారట. అది తనలో ఆత్మవిశ్వాసం పెంచుతుందని చెప్తుంటారు. తన రెండు దంతాల మధ్యనున్న గ్యాప్‌ను తన విలక్షణ నవ్వు, గళాన్ని కాపాడుకునేందుకు ఈ బీమా వైపు మొగ్గు చూపానని వెల్లడించారు. బ్రిటన్‌కు చెందిన 38 ఏళ్ల సింథియా నటన, గాత్రంతో ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు.ఎమ్మీ,గ్రామీ, ఆస్కార్, టోనీవంటి ప్రతిష్టాత్మక అవార్డులకు నామినేషన్లను పొందారు. వాటిల్లో ఆస్కార్ తప్ప మిగతావాటిని ఆమె అందుకున్నారు. ఆమె నటించిన విక్: ఫర్ గుడ్, చిల్డ్రన్ ఆఫ్ బ్లడ్ అండ్ బోన్ చిత్రాలు త్వరలో విడుదలకానున్నాయి. ఇక ఆమె ఇన్స్యూరెన్స్ నిర్ణయం అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెను హాలీవుడ్‌లో 'అత్యంత విలువైన చిరునవ్వు' కలిగిన మహిళగా పిలుచుకుంటున్నారు. ఇలా శరీర భాగాలను ఇన్స్యూరెన్స్ చేయించుకున్న సెలబ్రిటీలు చాలామందే ఉన్నారు.జెన్నిఫర్ లోపెజ్ తన వీపు భాగాన్ని రూ.200కోట్లకు బీమా చేయించారని గతంలో వార్తలు వచ్చాయి.అమెరికన్ సింగర్ మారియా కరే తన కాళ్లు, స్వరపేటికలకు రూ.500 కోట్లకు ఇన్స్యూరెన్స్ తీసుకున్నారు. ఫుట్‌బాల్ దిగ్గజాలు క్రిస్టియానో రొనాల్డో, డేవిడ్ బెన్హామ్ తమ కాళ్లకు బీమా తీసుకున్నారు. బ్రిటిష్ సెలబ్రిటీ చెఫ్ గోర్డన్ రామ్సే తన నాలుకకు ఇన్స్యూరెన్స్ తీసుకోవడం గమనార్హం.






# ఐదో టెస్ట్..కష్టాల్లో భారత్

◆ 177/6..శుభమన్ గిల్ రికార్డ్ ◆ ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు

లండన్: ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఓవల్ మైదానంలో ఇంగ్లాండ్,భారత్ మధ్య చివరిటెస్టు గురువారం ప్రారంభమైంది. ఈమ్యాచ్‌లో గెలిస్తేనే సిరీస్‌ను భారత్ 2-2చేస్తుంది.కానీ, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఈ మ్యాచ్‌ను భారత్ పేలవంగా ఆరంభించింది. తొలి సెషన్‌లోనే రెండు వికెట్లు కోల్పోయింది. ఆట మొదలైన కాసేపటికే యశస్వి జైస్వాల్ (2)ని అట్కిన్సన్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. క్రీజులో కుదురుకున్నట్లు కనిపించిన కేఎల్ రాహుల్ (14, 40 బంతుల్లో) క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. 23ఓవర్ల ఆట తర్వాత వర్షం మొదలవడంతో ఆటను నిలిపివేసి భోజన విరామం ప్రకటించారు. అప్పటికీ భారత్ స్కోరు 72/2. ఈ క్రమంలోనే టీమిండియా కెప్టెన్ గిల్ ఓ రికార్డును బ్రేక్ చేశాడు. ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. సునీల్ గవాస్కర్ 1978/79లో వెస్టిండీస్‌పై 732 పరుగులు చేశాడు. ఇప్పుడు ఆ రికార్డును గిల్(737) బ్రేక్ చేశాడు. వర్షం కారణంగా రెండో సెషన్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. మూడో సెషన్‌లో ఆట తిరిగి ప్రారంభం కాగా కోలుకోలేని దెబ్బ తగిలింది. కుదురు కున్నట్లే కనిపించిన శుభమన్ గిల్(21) 83 పరుగుల వద్ద రన్ అవుట్ అయ్యాడు. 101పరుగుల వద్ద సాయిసుదర్శన్ (38 రన్స్, 108 బంతులు) టంగ్ బౌలింగ్‌లో జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆ వెంటనే 123 పరుగుల వద్ద రవీంద్ర జడేజా (9 రన్స్, 13 బంతులు) టంగ్ బౌలిం గ్‌లోనే జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ధ్రువ్ జురెల్ (19 పరుగులు) 153 పరుగుల వద్ద ఆట్కిన్‌సన్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా అవుట్ అయ్యాడు. కడపటి వార్తలందే సమయానికి భారత్ 177/6తో ఉంది. కరుణ్‌నాయర్(32 పరుగులు), వాషింగ్టన్ సుందర్(4) గ్రీజులో ఉన్నారు.




## ఇంగ్లండ్ రివ్యూను కాపాడిన అంపైర్

*ఇంగ్లాండ్, భారత్ మధ్య ఓవల్ మైదానంలో ఐదో టెస్టు జరుగుతోంది. టాస్ ఓడి టీమ్ ఇండియా బ్యాటింగ్‌కు దిగింది. 23 ఓవర్ల ఆట తర్వాత వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్ను నిలిపివేశారు. అప్పటికి భారత్ స్కోరు 72/2. సాయి సుదర్శన్ (25లి), శుభ్రమన్ గిల్ (15) క్రీజులో ఉన్నారు. అయితే, ఈ మ్యాచు ఆన్ ఫీల్డ్ అంపైర్లలో ఒకరైన కుమార్ ధర్మసేనపై నెటిజన్లు ఫైరవుతున్నారు. ఇంగ్లాండ్ ఒక రివ్యూను కోల్పోకుండా కాపాడటమే ఇందుకు కారణం.*

*అసలేం జరిగిందంటే.. జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్లో రెండో బంతిని సాయి సుదర్శన్ ఎదుర్కొన్నాడు. ఇన్సింగ్ యార్కర్గా వచ్చిన ఈ బంతిని ఆడే క్రమంలో సాయి సుదర్శన్ కిందపడ్డాడు. అయితే, బంతి బ్యాట్‌కు తాకింది. ఈ విషయాన్ని గమనించని ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. కానీ, అంపైర్ కుమార్ ధర్మసేన 15 సెకన్ల డీఆర్‌ఎస్ టైమర్ ముగియక ముందే బంతి ఇన్సైడ్ ఎడ్జ్ అయిందని తన చేతి వేళ్లతో సంజ్ఞ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ రివ్యూకు వెళ్లలేదు. ఒకవేళ ఇంగ్లిష్ జట్టు డీఆర్‌ఎస్ కోరితే ఒక రివ్యూను కోల్పోయేది. అంపైర్ సంజ్ఞ చేయడంతో ఇంగ్లాండ్ రివ్యూ తీసుకోలేదని, అంపైర్లు ఇలా వ్యవహరించడం మంచి పద్ధతి కాదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.*




### ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్లు

- 737 -శుభమన్ గిల్ (ఇంగ్లాండ్‌పై) 2025
- 732 -గవాస్కర్ (వెస్టిండీస్‌పై) 1978/79
- 655 -విరాట్ కోహ్లి (ఇంగ్లాండ్‌పై) 2016/17
- 610 -విరాట్ కోహ్లి (శ్రీలంకపై) 2017/18
- 503 -విరాట్ కోహ్లి (ఇంగ్లాండ్‌పై) 2018

# ఆస్ట్రేలియా టూర్‌కు రెడీ

## భారత్ అండర్ 19 జట్టు సిద్ధం: వైభవ్ సూర్యవంశీకి చోటు






భారత క్రికెట్ నియంత్రణ మండలి తాజాగా ఆస్ట్రేలియా టూర్ కోసం అండర్-19 జట్టును ప్రకటించింది. ఈ టూర్‌లో భారత యువ జట్టు.. ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో మూడు వన్డే మ్యాచ్‌లు, రెండు మల్టీ-డే మ్యాచ్‌లు ఆడనుంది. సెప్టెంబర్ 2025లో జరిగే ఈ సిరీస్ యువ క్రికెటర్లకు తమ సత్తా చాటేం దుకు మంచి అవకాశమని చెప్పవచ్చు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఈ జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇంగ్లండ్ టూర్‌లో అతడు చూపించిన ప్రతిభ ఈ ఎంపికకు కారణమైంది. ఇంగ్లం డ్‌లో జరిగిన యూత్ వన్డే సిరీస్‌లో 3-2 తేడాతో భారత్ విజయం సాధించగా, రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ డ్రాగా ముగిసింది. వైభవ్ లాంటి యువ క్రీడాకారులు ఈ టూర్‌లోనూ తమ ఆటతీరుతో ఆకట్టుకోవాలని ఆశిస్తున్నారు.

### ఆయుష్ మాత్రే నాయకత్వం

ఈ టూర్‌కు ఆయుష్ మాత్రే జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లండ్ టూర్‌లో కూడా అతడు నాయకత్వ బాధ్యతలు నిర్వర్తించాడు. తన సారథ్యంలో భారత యువ జట్టు ఆకట్టుకునే ప్రదర్శన కనబరిచింది. దీంతో ఆయుష్ నాయకత్వంలో ఆస్ట్రేలియా గడ్డపై భారత యువ క్రికెటర్లు తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. సెప్టెంబర్ 21 నుంచి ఈ టూర్ మొదలు కానుం ది. మూడు వన్డే మ్యాచ్‌లు సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3 వరకు జరగనున్నాయి. అలాగే మొదటి మల్టీ-డే మ్యాచ్ కూడా ఈ తేదీల్లోనే ఉంటుంది. రెండో మల్టీ-డే మ్యాచ్ అక్టోబర్ 7 నుంచి మొదలవుతుంది. ఈ మ్యాచ్‌లన్నీ నార్త్‌లో జరగనుండగా, రెండో మల్టీ-డే మ్యాచ్ మాకేలో ఆడనున్నారు. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లలో సత్తాచాటిన యువ ఆటగాళ్లు ఆస్ట్రేలియాతోనూ రాణించాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు.

### ఆస్ట్రేలియా గడ్డపై సవాల్

ఇంగ్లండ్ టూర్‌లో సాధించిన విజయాలతో ఉత్సాహంగా ఉన్న భారత అండర్-19 జట్టు, ఆస్ట్రేలియా గడ్డపై కూడా అదే జోరును కొనసాగించాలని భావిస్తోంది. ఆస్ట్రేలియా జట్టు ఇండియాకు గట్టి పోటీ ఇవ్వనుంది. ఈ టూర్‌లో భారత యువ క్రికెటర్లు తమ బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరచాలని అభిమానులు ఆశిస్తున్నారు.

### జట్టు వివరాలు:

ఆయుష్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, రాహుల్ కుమార్, అభిగ్యాన్ కుండు (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), ఆర్.ఎస్.అంబ్రిష్, కనిష్క్ చౌహాన్, నామన్ పుష్పక్, హేనిల్ పటేల్, డి.దీపేష్, కిషన్ కుమార్, అన్మోల్‌జీత్ సింగ్, ఖిలన్ పటేల్, ఉధవ్ మోహన్, అమన్ చౌహాన్



## క్రిష్‌తో హ్యాట్రిక్ కోసం..

నందమూరి బాలకృష్ణ నుంచి రానున్న భారీ చిత్రం "అఖండ-2 తాండవం". ఈ సినిమా తర్వాత బాలయ్య సాలిడ్ లైనప్‌తో సిద్ధంగా ఉండగా.. విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితో మరో సినిమా చేయడానికి బాలయ్య అంగీకరించారన్న టాక్ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. ఇది కనుక ట్రాక్ మీదకువస్తే.. -గౌతమి పుత్రశాతకర్ణి, ఎన్టీఆర్ బయోపిక్ తర్వాత హ్యాట్రిక్ సినిమా అవుతుంది. సక్సెస్, సూపర్ సక్సెస్‌తో సంబంధం లేకుండా బాలయ్య తన వైవిధ్యమైన నటనతో ఆడియన్స్‌పై బలమైన ముద్రవేసిన ఆ సినిమాలతో. ఇప్పుడు క్రిష్ అనుకుంటున్న ప్రాజెక్టులో సైతం బాలయ్య మరోసారి డ్యూయల్ రోల్ చేసే అవకాశం లేకపోలేదన్న టాక్ వినిపిస్తోంది. బాలయ్యకు డ్యూయల్ రోల్ క్యారెక్టర్లు కొత్తకాదు. క్రిష్ ప్రాజెక్టులోనూ ఆ ప్రత్యేకతను నిలుపుకునే అవకాశం ఉందొచ్చంటున్నారు. ఈ ఇండస్ట్రీ టాక్‌పై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

# వృద్ధులకు ఆసరాగా...

సినీనటుడు సోనూసూద్ మరోసారి పెద్ద మనసు చాటుకున్నారు. దేశంలో కరోనా సమయంలో ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి 'రియల్ హీరో' అనిపించుకున్న ఆయన.. జులై 30న 52వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈసందర్భంగా ఆయన మరో గొప్ప పనికి శ్రీకారం చుట్టారు. వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 500మంది వృద్ధులకు ఇందులో ఆశ్రయం కల్పించనున్నట్లు తెలిపారు. ఎవరూలేని వృద్ధులకు సురక్షిత మైన ప్రేమతో కూడిన వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ ప్రయత్నమన్నారు. వాళ్లకు కేవలం ఆశ్రయం ఇవ్వడంతోపాటు వైద్య సంరక్షణ, పోషకాహారం కూడా అందించనున్నట్టు వెల్లడించారు. మలివయసులో వారికి కావాల్సిన ఎమోషనల్ సపోర్ట్ కూడా అందించేలా వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దీంతో ఈ రియల్ హీరోపై మరోసారి ప్రశంసల వర్షం కురుస్తోంది.

సోనూసూద్ గొప్ప మనసు చాటుకోవడం ఇదే తొలిసారి కాదు. కరోనా సమయం నుంచి ఆయన తరచూ ఇలాంటి పనులు చేస్తూనే ఉన్నారు.



సినిమాలో విలన్ పాత్రల్లో నటించిన ఆయన లాక్ డౌన్ కాలంలో వలస కూలీలను తన సొంత ఖర్చులతో సొంతూళ్లకు పంపించడం ద్వారా రియల్ హీరోగా జనం హృదయాల్లో చోటు దక్కించుకున్నారు. ఆ తర్వాత నుంచి సోషల్ మీడియా వేదికగా తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ వారికి సాయం చేస్తున్నారు. ఆయన సామాజిక సేవలకుగాను మిస్ వరల్డ్ 2025 ఫైనల్స్ వేదికలో ప్రతిష్ఠాత్మక మానవతావాది అవార్డును అందుకున్న విషయం తెలిసిందే.




## తమిళ నటుడి మోసం.. అరెస్ట్

కోలీవుడ్ నటుడు ఎస్.శ్రీనివాసన్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.1000 కోట్ల రుణం ఇప్పిస్తానంటూ ఓ సంస్థనుంచి ఆయన రూ.5 కోట్లు తీసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 2018లో శ్రీనివాసన్ ఓ సంస్థకు రూ.1000 కోట్లు రుణం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. దానికోసం వారి వద్ద నుంచి ముందుగా రూ.5 కోట్లు తీసుకున్నారు. రుణం రాకపోతే మొత్తాన్ని 30 రోజుల్లో తిరిగిస్తానని చెప్పారు. ఈ డబ్బును సినిమా నిర్మాణం, వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నారు. రుణం రాకపోవడంతో ఆ సంస్థ యాజమాన్యం పోలీసులను ఆశ్రయించింది. దీంతో ఢిల్లీ పోలీసులు చెన్నైలో శ్రీనివాసన్‌ను అరెస్ట్ చేశారు.



2010లో ఇండస్ట్రీలోకి వచ్చిన శ్రీనివాసన్ పలు తమిళ చిత్రాల్లో నటించారు. 2011లో 'లతిక అనే సినిమాలో హీరోగా నటించారు. ఇది ఆదరణ సొంతం చేసుకోవడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. ఇప్పటివరకు 60కు పైగా సినిమాల్లో నటించారు. నటుడుగా అలరిస్తూనే పలు సినిమాల్లో కమెడియన్‌గా కనిపించారు. మరికొన్నింటికి నిర్మాతగానూ వ్యవహరించారు. ఒకవైపు సినిమాల్లో నటిస్తూనే చెన్నైలో ఓ ఫైనాన్స్ సంస్థను స్థాపించారు. ఆ సంస్థ పేరుతోనే ఈ మోసానికి పాల్పడ్డారు.ం



## మృణాల్‌కు టీం సర్‌ప్రైజ్

'సీతారామం' సినిమాలో తన అమాయకత్వంతో ఆకట్టుకుంది నటి మృణాల్ ఠాకూర్. అప్పటినుంచి టాలీవుడ్‌కి ఆమె ఫేవరెట్ హీరోయిన్. వరుస సినిమాలతో బిజీగావున్న ఆమె ప్రస్తుతం అడివి శేష్ సరసన 'డెకాయిట్లో నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ టీమ్ ఆమెకు ఓ స్వీట్ సర్ప్రైజ్ ఇచ్చింది. ఆగస్టు 1న మృణాల్ పుట్టినరోజు కావడంతో ఆమెకు మూవీ సెట్‌లో ప్రీ బర్త్‌డే సెలబ్రేషన్స్ చేశారు. ఆమెకు తెలియకుండా కేక్ తీసుకొచ్చి టీమ్ సభ్యులంతా తలుపు కొట్టి సర్ప్రైజ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. కేక్ కట్ చేసిన మృణాల్ టీంతో కలిసి డ్యాన్స్ చేశారు. 'హ్యాపీ బర్త్‌డే సరస్వతి' అంటూ అందరూ విష్ చేయడంతో -ఈ సినిమాలో ఆమె పాత్ర పేరు సరస్వతి అని తెలుస్తోంది. షానీల్ డియో దర్శకత్వంలో 'డెకాయిట్... ఒక ప్రేమకథ' పేరుతో రానున్న చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. వైవిధ్యమైన కథతో రూపొందుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంతో ఆయన టాలీవుడ్‌కు ఎంట్రీ ఇస్తుండడం విశేషం. డిసెంబర్ 25న సినిమా విడుదల కానుంది.

## ఫస్ట్ వీక్‌లోనే ఫైర్‌స్టార్ కమింగట!

పవన్ కళ్యాణ్, ప్రియాంక అరుళ్ మోహనన్ లీడ్‌రోల్స్‌లో దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన యాక్షన్ చిత్రమే "ఓజీ". ప్రాజెక్టుపై ఆదినుంచీ హైప్ నెలకొంది. ఇక ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి మేకర్స్ మ్యూజికల్ బ్లాస్ట్‌ని సిద్ధం చేస్తున్నారు. దీనితో ఓజీ సినిమా మొదటి పాటని సిద్ధం చేస్తుండగా దీనిపై అనౌన్సమెంట్ వీకెండ్‌లోనే ఇవ్వనున్నట్టుగా వినిపిస్తుంది. ఇక దీని తోనే ఒక కొత్త పోస్టర్ సహా డేట్‌ని అనౌన్స్ చేస్తారట. ఇక డేట్ విషయానికి వస్తే ఆగస్ట్ 3న లేదా 5న అవైటెడ్ ఫైర్ స్ట్రాం ఈజ్ కమింగ్ సాంగ్‌ని విడుదల చేస్తారట. దీనిపై అధి కారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తోంది. అలాగే సెప్టెంబర్ 25న సినిమా గ్రాండ్‌గా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్‌కి రాబోతుంది.



# నేనేంటో నాకు తెలుసు

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి స్టార్‌గాఎదిగారు నటుడు విజయ్ సేతుపతి. ఆయనపై ఓ మహిళ ఇటీవల సంచ లన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని ఆమె సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు. దీంతో ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా తనపై వచ్చిన ఆరోపణలపై విజయ్ సేతుపతి స్పందించారు. తన కుటుంబం ఎంతో బాధ పడిందన్నారు. ఆమెపై తన టీమ్ సైబర్‌క్రైమ్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. "నన్ను ఎన్నోఏళ్లుగా చూస్తున్నవారంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. నేనేంటో నాకు తెలుసు. ఈ రకమైన తప్పుడు ఆరోపణలు నన్ను బాధించ లేవు. కానీ, నా కుటుంబం, సన్నిహితులు ఎంతో కలత చెందారు. వీటిని పట్టించుకోకండి. ఆమె ఫేమస్ కావడం కోసం కావాలని ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు హైలైట్ అవుతుంది.పాపం ఎంజాయ్ చేయనీయండి అని వారితో చెప్పాను. మేము ఆమెపై సైబర్ క్రైంలో ఫిర్యాదు చేశాం. ఏడేళ్లుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొ న్నాను. ఇప్పటివరకూ దేనికీ భయపడ లేదు. ఇలాంటివి ఎప్పటికీ నన్ను బాధించవు" అని విజయ్ సేతుపతి వివరించారు.

కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ ఉందని.. తన స్నేహితురాలు ఎంతో ఇబ్బందిపడిందని రమ్య అనే మహిళ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. విజయ్ సేతుపతి కూడా ఆమెను ఇబ్బంది పెట్టారని తెలి పింది. తన స్నేహితురాలు మానసికంగా కుంగు బాటుకు గురైందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. అయితే ఆమె తన పోస్టును కొన్ని గంటల్లో డిలీట్ చేసింది. దీంతో విజయ్ అభిమానులు ఆమెపై విరుచుకుపడ్డారు. విమర్శలు నిజమైతే పోస్ట్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్నించారు. దీంతో ఆ మహిళ మరో పోస్ట్ పెట్టి వివరణ ఇచ్చింది. కోపంలో ఇలా చేశానని.. అది వైరల్ అవుతుందని ఊహించలేదని పేర్కొంది.

